రైతును రాజుని చేయటమే చంద్రబాబు ఆశయం

విశాలాంధ్ర-పామూరు రూరల్ : అన్నదాత సుఖీభవ, రైతన్నే రారాజుగా చూడటమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని దూబగుంట రైతు సేవా కేంద్రంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యక్ష ప్రసారంను తిలకించారు. అనంతరం పక్షవాతంతో బాధపడుతున్న ఉడుముల నాగార్జున రెడ్డిని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల టీడిపి అధ్యక్షులు బొల్లా నరసింహారావు, మండల రైతు సంఘం అధ్యక్షులు ఉడుముల ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పోతురాజు వెంకట్రావు, డి.శంకర్, ఇర్రి కోటిరెడ్డి, తిరుపతయ్య పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

నెలరోజుల్లో ఆరడుగుల రోడ్డు వేయిస్తాం

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల హామీ

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు నగరంలోని 21వ డివిజన్ ఎస్‌జిఓ హోమ్ ప్రాంతం నందు కొంత మంది ప్రజలు రోడ్డు వసతి లేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని మున్సిపల్ అధికారులతో కలిసి ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు పరిశీలించారు. ఆక్రమణలు అన్ని తొలిగించి ప్రజలు నడవటానికి ఇబ్బంది లేకుండా 6 అడుగుల రోడ్డు ఒక్క నెలలో పూర్తి చేసి ఏర్పాటు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే దామచర్ల ఆదేశించారు. నష్టపోతున్న ప్రజలకు టీడీఆర్ బాండ్లు రూపంలో వారికి లబ్ది చేకూర్చాలని అధికారులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ వెంకటేశ్వరావు, డివిజన్ అధ్యక్షులు బాబురావు, కాశీరావు, పొన్నారసు మురళి మరియు అధికారులు పాల్గొన్నడం జరిగినది.

6న రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండల కేంద్రమైప నాగులుప్పలపాడులో మహాపరినిర్వణ దివాస్ సందర్భంగా డిసెంబరు 6న మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తేళ్ల రవికుమార్ పేర్కొన్నారు. గ్రామంలోని ఎంపీపీ స్కూల్ ఆవరణలో ఒంగోలు రిమ్స్, రెడ్స్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బి.ఎన్.విజయకుమార్ ప్రారంభిస్తారని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, కళాశాల విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నీటి ట్యాంకుల క్లోరినేషన్

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని పలు నీటి ట్యాంకులను బుధవారం క్లోరినేషన్ నిర్వహించారు. ఎంపీడీవో సానికొమ్ము సత్యం మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిసెంబర్ మాసమును జల సురక్ష మాసంగా ప్రకటించి ఉన్నందున, మండలంలోని కొమరోలు గ్రామపంచాయతీ నందు ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్ ట్యాంకులు క్లీనింగ్ చేయించి, నీరు నింపిన తర్వాత క్లోరినేషన్, వాటర్ టెస్టింగ్ చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి జనార్దన్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రాల్లో రైతన్న మీకోసం వర్క్ షాప్

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో రైతన్న మీకోసం వర్క్ షాపులు నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి కే రాజశ్రీ తెలిపారు. గత వారంలో ఇంటింటికి రైతులు వద్దకు వెళ్లి తెలుసుకున్న సమస్యలు, వారు అవలంబిస్తున్న సాగు పద్ధతులు తెలుసుకొని వ్యవసాయంలో రైతులు ఆధునిక పద్ధతులు వైపు మారాలని సూచించినట్లు ఆమె తెలిపారు. రైతులు ఏ విధంగా నూతన పద్ధతులు అవలంబిస్తే ఆర్థికంగా ముందుకు పురోగతి చెందగలరు అనే వాటి మీద విపులంగా రైతులతో చర్చించి తరువాత వచ్చే 3 సీజన్లలకు సంబంధించిన సాగు ప్రణాళిక తయారుచేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నల్లజర్ల రైతు సేవా కేంద్ర పరిధిలో రైతులతో చర్చించి వివిధ సాగు యాజమాన్య పద్ధతులు, వ్యవసాయంలో నూతన ఒరవడి ఏ విధంగా తేవాలనేది రైతులను ఉద్దేశించి మాట్లాడే లైవ్ ప్రోగ్రాం అన్ని రైతు సేవా కేంద్రాల్లోని ప్రత్యక్ష ప్రసారం రైతులకు చూపించడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర - సింగరాయకొండ : మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ వేల్పుల సింగయ్య ఆధ్వర్యంలో సోమరాజుపల్లి తెలుగు యువత అధ్యక్షులు షేక్ కరీముల్లా(ఢిల్లు) బుధవారం సింగరాయకొండ మండలం సోమరాజుపల్లి పంచాయతీ పరిధిలోని 5 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 1,000 నోటు పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేయడంతో పాటు, సుమారు 300 మంది విద్యార్థులకు శుభదినాన భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సేవా కార్యక్రమంలో రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్న వేల్పుల సింగయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అన్ని విధాలా సహకారం అందించడం సమాజపు బాధ్యత అని అన్నారు. ముఖ్యమంత్రి స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా మంత్రి స్వామి, దామచర్ల సత్యల నాయకత్వంలో సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. అనంతరం పుట్టినరోజు కే కట్ చేసి మంత్రి స్వామికి ఘనంగా వేడుకలు నిర్వహించారు. స్థానిక నాయకులు వేల్పుల వెంకట్రావు, నర్రా రాంబాబు, శీలం చంటి, వేల్పుల సుధాకర్, షేక్ నసీర్, రఫీ, ఉపాధ్యాయులు అర్రిబోయిన రాంబాబు, న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు, అన్వర్, రాజగోపాల్, వలి, ప్రభాకర్ పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం

కలెక్టర్ పి.రాజాబాబు

విశాలాంధ్ర-మద్దిపాడు : రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నట్లు కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. ' రైతన్నా - మీకోసం ' కార్యక్రమంలో భాగంగా బుధవారం మద్దిపాడు మండలం దొడ్డవరంలో నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ పంట ఉత్పత్తులకు అవసరమైన గిట్టుబాటు ధరలు కల్పించడంతోపాటు సాగులో నూతన పరిజ్ఞానాన్ని రైతులకు ప్రభుత్వం అందుబాటులోకి తెస్తున్నట్లు చెప్పారు. వినూత్న విధానాలతో రాబడి పెంచుకునేలా రైతులు కూడా ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు. ఆయా విషయాలపై అవగాహన కల్పించేందుకే ఇలాంటి ప్రత్యేక వారోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాగులో రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు ఇచ్చేందుకు క్షేత్రస్థాయిలో వ్యవసాయ సిబ్బంది అందుబాటులో ఉంటున్నట్లు చెప్పారు. భూమి రకం, వాతావరణ పరిస్థితులు, మార్కెటింగ్ అవకాశాలపై రైతులకు వారు అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. రైతులు, వ్యవసాయ అధికారులు సమిష్టిగా పనిచేస్తేనే ఈ రంగం మరింత అభివృద్ధి వైపు సాగుతుందని కలెక్టర్ చెప్పారు. అందుకే స్థానిక వనరులను సమర్థంగా రైతులు వినియోగించుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, బీసీ సంక్షేమ అధికారి నిర్మల జ్యోతి, తహసీల్దార్ ఆదిలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

హాస్టళ్ల నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

విశాలాంధ్ర-మద్దిపాడు : హాస్టళ్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఎంత మాత్రమూ సహించబోనని కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. హాస్టళ్లలోని పరిస్థితులను పర్యవేక్షించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వార్డెన్లపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మద్దిపాడులోని బీసీ, ఎస్సీ బాలుర హాస్టళ్లను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆయా ప్రాంగణాలు మొత్తం కలియతిరిగి తరగతి గదులను, టాయిలెట్లను, ఇతర వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు. బీసీ హాస్టల్లో మరుగుదొడ్లు సరిగా లేకపోవడంతో వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజిస్టర్లను తనిఖీ చేసి వంట సరుకుల నిల్వలను పరిశీలించారు. విద్యార్థుల కోసం ప్రభుత్వం సరఫరా చేసిన వేరుశనగ చిక్కీలను వారికి సక్రమంగా వార్డెన్ అందజేయకపోవటంపై తీవ్రంగా కోప్పడ్డారు. వార్డెన్ ను తక్షణమే అక్కడి నుంచి బదిలీ చేయాలని జిల్లా బీసీ సంక్షేమ అధికారి నిర్మల జ్యోతిని ఆదేశించారు. విశాలమైన హాస్టల్ ప్రాంగణాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ చెప్పారు.

విభిన్న ప్రతిభావంతులను ప్రోత్సహించాలి

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లాలో విభిన్న ప్రతిభా వంతులను ప్రోత్స హించడానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పి.రాజబాబు అన్నారు. బుధవారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విభిన్న ప్రతిభావంతులకు అవసరమైనఅన్ని సౌకర్యాలను కల్పిస్తా మని ఆయన చెప్పారు.జిల్లాలో అన్ని ప్రభుత్వ శాఖల్లో విభిన్న ప్రతిభావంతు లకు ప్రభుత్వం నిబంధనల మేరకు ఉద్యోగ అవకాశాలు పదోన్నతులు కల్పిస్తా మని ఆయన చెప్పారు. ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని ఆయన చెప్పారు. విభిన్న ప్రతిభావంతు లకు నెలకు 6వేల రూపాయలు పెన్షన్లు ప్రభుత్వం అంది స్తుందని ఆయన చెప్పారు. జిల్లాలో విభిన్న ప్రతిభా వంతుల కోసం సమగ్ర సంక్షేమ హాస్టల్ ను ఏర్పాటు చేయడానికి ప్రణాళిక లు తయారు చేయాల నిఅధికారులను ఆదేశించామని ఆయన చెప్పారు. విభిన్న ప్రతిభా వంతులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. విభిన్న ప్రతిభా వంతుల స్వయం సహాయక సంఘాల ను బలోపేతం చేయడానికి వారిఆర్థిక అభివృద్ధి కోసం కృప స్వచ్ఛంద సంస్థతో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ డైరెక్టర్ ఎం.ఓ.యు కుదుర్చు కున్నారు. అనంతరం విభిన్న ప్రతిభా వంతులు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్, గంగాడ సుజాత, జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసు, లోక్ ఆదాలత్ జడ్జి ఎస్.కె ఇబ్రహీం షరీఫ్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీహరి, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ అధికారి సువార్త, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటేశ్వర్లు, మున్సిప ల్ కమిషనర్ వెంకటే శ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. యర్రగొండపాలెం పట్టణంలోని రైతు సేవా కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. అనంతరం రైతులకు పంటలపై పలు అవగాహన, సలహాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ రైతులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, నూతన ఒరవడికలతో టెక్నాలజీని కూటమి ప్రభుత్వం రైతులకు పరిచయం చేసి అధిక లాభర్జనకు సాయపడుతున్నామన్నారు. తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీఏ వెంకటరమణ, ఏఓ నీరజ, మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు, టీడీపీ మండల అధ్యక్షులు చిట్యాల వెంగళ రెడ్డి పాల్గొన్నారు.

సాధ్య షూ మార్ట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే తాటిపర్తి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ లో గురిజేపల్లి సర్పంచ్ ఫిలిప్ నూతన సాధ్య షూ మార్ట్ ను వైసీపీ అధికార ప్రతినిధి, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం ఎంపీపీ దొంతా కిరణ్ గౌడ్, మండల కన్వీనర్ ఏ.ముసలారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ఒంగోలు మూర్తి రెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-ఒంగోలు : క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్, డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి వికసిత్ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. హెచ్ డీ ఎఫ్ సీ బ్యాంక్, రిమ్స్ బ్లడ్ సెంటర్ సంయుక్త సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కళాశాలకు చెందిన 70 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. రక్తదానం ప్రాణదాణంతో సమానం అని, రక్తం దొరకక ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన పరిస్థితులు ఏర్పాడ్డాయని క్విస్ విద్యాంసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి అన్నారు. అలాంటి పరిస్థితులు తలెత్తకుండా విద్యార్థులకు అవగాహన కల్పించి, రక్తదానం ప్రాధాన్యత వివరించి, స్వచ్ఛందంగా విద్యార్థులు ముందుకు వచ్చి రక్తదానం చేసేలా ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, విద్యార్థుల్లో సేవా భావం పెంపొందించేందుకు ఇవి ఎంతగానో దోహదపడతాయని విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి దేవి అన్నారు. ఈ రక్తదాన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, హెచ్ డీ ఎఫ్ సీ క్లస్టర్ హెడ్స్ శ్రీకాంత్ సుకుబోయిన, రేగుల గిరిబాబు, బీఎం మండవ రాధారాణి, బీఓఎమ్ మల్లికార్జున జాజుల, బ్యాంక్ సిబ్బంది, రిమ్స్ రక్తదాన కేంద్రం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని కళాశాల ఎన్ ఎస్ ఎస్ డీన్ డాక్టర్ నవనీత కృష్ణన్ పర్యవేక్షించారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగించుకోవాలి

మీకోసంలో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

విశాలాంధ్ర-పామూరు : అన్నదాతల సంక్షేమమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగించుకోవాలని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. బుధవారం మండలములోని వగ్గంపల్లి పల్లి గ్రామంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు పరుస్తూ రైతన్నలకు అండగా నిలుస్తున్న ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు, సింగిల్ విండో అధ్యక్షులు ఉప్పలపాటి హరిబాబు, ఏఎంసి వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, మోపాడు ప్రాజెక్టు సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య, నియోజకవర్గ బిజెపి నాయకులు కొండిశెట్టి వెంకటరమణయ్య,మండల తెలుగు రైతు అధ్యక్షులు ఉడుముల ప్రభాకర్ రెడ్డి, సర్పంచి డి.సుబ్బయ్య, మెడబలిమి వెంకటరావు, తదితర ఎన్డీఏ కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే కందుల

విశాలాంధ్ర-మార్కాపురం : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి పరుగులు పెడుతుందని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్కాపురం జిల్లాకు ఆమోదం తెలిపిన సందర్భంగా పట్టణ టీడీపీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి బుధవారం సాయంత్రం అభినందన సభ జరిగింది. ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా మార్కాపురం జిల్లా కావాలని ఈ ప్రాంత ప్రజలు ఆందోళనలు చేసినప్పటికీ గత వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకుండా పశ్చిమ ప్రజలను తీవ్ర నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన వాగ్దానం మేరకు మార్కాపురం జిల్లాకు ఆమోదం తెలపడం హర్షణీయమని అన్నారు. అన్ని రంగాల్లో పూర్తిగా వెనుకబడిన పశ్చిమ ప్రాంత ప్రజల ఆకాంక్షల మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మనకు జిల్లా ఇచ్చి గొప్ప నిర్ణయం తీసుకున్నారని అన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో దివాలా తీసిందని అటువంటి విపత్కర సమయంలో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు తన అనుభవం, దూరదృష్టితో సంస్కరణలు చేపడుతూ మరోవైపు సంపదను సృష్టిస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు జరుపుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఇబ్రహీం, పట్టణ పార్టీ మాజీ అధ్యక్షులు డాక్టర్ ఎస్‌కె మౌలాలి పాల్గొన్నారు.

వైపాలెం నియోజకవర్గం నుండే ప్రధాన పార్టీలకు రాష్ట్ర అధికార ప్రతినిధులు

- బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధిగా ఏలూరి
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా గూడూరి ఎరిక్షన్ బాబు
- వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఎమ్మెల్యే తాటిపర్తి
- జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధిగా గౌతమ్ రాజ్

విశాలాంధ్ర-మార్కాపురం : రాష్ట్రంలోని నాలుగు ప్రధాన రాజకీయ పార్టీలకు ఎర్రగొండపాలెం నియోజకవర్గం నుండే అధికార ప్రతినిధులుగా ఉండడం విశేషంగా చెప్పుకోవచ్చు. దేశంలోనే అతిపెద్ద పార్టీగా ఉన్న భారతీయ జనతా పార్టీకి కీలకమైన రాష్ట్ర మీడియా ప్రతినిధిగా పెద్దారవీడు మండలం గొబ్బూరు గ్రామానికి చెందిన డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి, అధికార పార్టీ అయిన టీడీపీకి రాష్ట్ర అధికార ప్రతినిధిగా గూడూరి ఎరిక్షన్ బాబు, వైసీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్ర శేఖర్, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాను, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న డాక్టర్ పాకనాటి గౌతమ్ రాజ్ కూడా ఆ పార్టీకి రాష్ట్ర అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తుండటం విశేషం. ఇటీవలే బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధిగా నియమితులైన డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పలు టీవీ చానల్స్‌లో ప్రజా సమస్యలపై తనదైన శైలిలో వినిపించి పార్టీలకు, వర్గాలకు రహితంగా ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.

మెప్మా కార్యాలయంలో దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర -చీమకుర్తి : చీమకుర్తి మెప్మా కార్యాలయంలో దివ్యాంగుల విభిన్న ప్రతిభావంతుల అంతర్జాతీయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రకాశం జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ పి.శ్రీహరి మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీహరి మాట్లాడుతూ మహిళలతో పాటు దివ్యాంగులకు రుణ సదుపాయం కల్పించాలని, వారిని ఆర్థికంగా బలోపేతం చేయడానికి మెప్మా కృషి చేస్తుందని అంగవైకల్యం శరీరానికే గాని మీ ఆలోచన కాదని దివ్యాంగులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మహిళలకు ఆర్థికంగా బలోపేతం చేయడానికి బాగా ఉపయోగపడుతుందని కూటమీ ప్రభుత్వం మెప్మా కు అన్ని విధాల సహాయపడుతుందని అలాగే దివ్యాంగులు కూడా సముచిత స్థానం కల్పిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల టౌన్ ఇన్చార్జి కాట్రగడ్డ రమణయ్య దుప్పట్ల పంపిణీ చేశారు. దివ్యాంగులు ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి యడ్లపల్లి రామబ్రహ్మం బహుమతులు మరియు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహకార సొసైటీ చైర్మన్ పూసపాటి వెంకట్రావు, పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు గొల్లపూడి సుబ్బారావు, అవనిగడ్డ శేషయ్య,గొల్లపూడి కోటేశ్వరరావు, రావిపాటి రాంబాబు,కౌన్సిలర్ గోరంట్ల అంజనీ దేవి, మహిళా అధ్యక్షులు గంగుల శివపార్వతి, శిద్దా సుధాకర్,జనసేన పార్టీ నాయకులు తాతినేని రాము, పట్టణ దివ్యాంగుల అధ్యక్షులు ఎస్.కె ఎండి రఫీ, జూటూరి వెంకట్రావు మరియు సంఘ సభ్యులు మద్దాలి మాధవరావు ఆర్పి పాల్గొన్నారు. ఇంత మంచి కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ప్రాజెక్టు డైరెక్టర్ పి. శ్రీహరి ఇన్చార్జి రూపు లక్ష్మిని అభినందించారు.

అకాడమిక్ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర- వెలిగండ్ల: 2025హ2026 గాను అకాడమిక్ ఇన్స్పెక్టర్ కొరకు ఆశావాహులు ఎస్జీటీ అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ దాసు ప్రసాద్ కోరారు. బుధవారం మండలంలోని విద్య వనరుల కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జడ్పీహెచ్ఎస్ పీఎన్వరం, ఎంపీపీ మోటిపల్లి సిపి, ఎంపీపీ వెదుల చెరువు, ఎంపీపీ గుమ్మల కర్ర జనరల్ స్కూల్ నందు దరఖాస్తు చేసుకోవాలని కోరారు, మరిన్ని వివరాల కొరకు కింద నెంబర్‌ను 95424 59924 సంప్రదించాలని తెలిపారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్ // కనిగిరి మెయిన్ బ్రాంచి-0959
M.S.R. రోడ్, కనిగిరి పోస్ట్ & మండలం, ప్రకాశం జిల్లా.

వాహనము ఈ-వేలం అమ్మకం

మా ద్వారా అందించబడిన క్రింద పేర్కొనిన వాహనానికి సంబంధించి "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "వున్నది వున్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన ఈ-వేలం కోసం ఈ-కొటేషన్ కోరబడుచున్నది. రుణానికి సంబంధించిన EMI లు చెల్లించుటలో రుణగ్రహీత విఫలమైనందున బ్యాంకు వారు వాహనాన్ని జప్తు చేశారు మరియు దిగువ తెలిపిన తేదీన ఆన్‌లైన్ వేలం ద్వారా వాహనాన్ని విక్రయించాలని నిర్ణయించారు.

రుణగ్రహీత పేరు మరియు చిరునామా	లోన్ అకౌంట్ నెంబర్	వాహనము వివరములు
శ్రీ కోడల వెంకట రమేష్ డోర్ నెం.4-198471ఎ, 2వ లైన్, చంద్రయ్య నగర్, వినాయక టెంపుల్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001 ఫోన్: 96761 88809	39032804654	వాహనం రిజిస్ట్రేషన్ నెం. AP39DJ2122, వాహనం మోడల్ / తయారీ: మారుతి స్విఫ్ట్ VDI రంగు: పెర్ల్ ఆర్కిటిక్ వైట్, ఛాసిస్ నెం. MBHCZC03SKI511165 ఇంజన్ నెం: DI3A-3558616

రిజర్వ్ ధర: రూ॥ 1,75,000/- EMD రూ॥ 17,500/-
బిడ్ పెంపు మొత్తం: రూ॥ 5,000/-
ఈ-వేలం తేది మరియు సమయం: 15-12-2025 ఉదయం 11-00 గం॥ల నుండి సా॥ 4-00 గం॥ల వరకు
బయానా మరియు డాక్యుమెంట్లు దాఖలుకు ఆఖరు తేది & సమయం: ది.14-12-2025 సాయంత్రం 5-00 గం॥ల లోపు

నిబంధనలు మరియు షరతులు: 1) వేలం ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలా ఉన్నది ఉన్నట్లుగా ప్రాతిపదికన మాత్రమే విక్రయించబడుతుంది మరియు రిజర్వు ధర కంటే తక్కువకు విక్రయించబడదు. 2) గెలుపొందిన బిడ్డరు అమ్మకం మొత్తంలో 25% (10+15%) మొత్తాన్ని వెంటనే చెల్లించవలెను మరియు మిగిలిన మొత్తాన్ని అమ్మకం జరిగిన 5 రోజులలోపు చెల్లించవలెను. చెల్లింపు చేయడంలో విఫలమైతే, అమ్మకం రద్దు చేయబడును మరియు ఇదివరకే చెల్లించిన మొత్తం స్వాధీనం చేసుకోబడుతుంది. 3) ఎటువంటి కారణాలు తెలియజేయకుండా వేలాన్ని రద్దు చేయు/వాయిదా వేయు హక్కు బ్యాంక్ వారు కలిగి వున్నారు. 4) సోమవారం నుండి శనివారం వరకు పని వేళల్లో తనిఖీ కోసం కారు అందుబాటులో ఉంటుంది. 5) ఈ-వేలానికి సంబంధించిన వివరమైన నియమ నిబంధనలు శ్రీ కోడల వెంకట రమేష్, లోన్ అకౌంట్ నెం.39032804654, https://baanknet.com/e-auction-psb/bidder registration వెబ్ పోర్టల్‌లో లభిస్తాయి మరియు టోల్‌ఫ్రీ నెంబర్: +91 8291220220, మెయిల్ ఐడి: support.baanknet@psballaiance.com ను సంప్రదించవచ్చును. ఏదైనా వాహనానికి సంబంధించిన విచారణ కోసం రికవరీ ఏజెంట్ మొబైల్ నెం. 8790964316 వారిని సంప్రదించవలెను.

తేది: 03-12-2025, ప్రదేశం: కనిగిరి
సం/- బ్రాంచ్ మేనేజర్ / చీఫ్ మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పంట మార్పిడి ద్వారా ఆదాయ పంటలు వేయాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పొదిలి : ఒకేపంటను సాగు చెయ్యకుండా పంట మార్పిడి ద్వారా ఆదాయన్ని ఇచ్చే పంటను రైతులు వేయాలని యంయల్ఏ కందుల నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఆముదాలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన రైతన్న-మీకోసం వర్క్ షాప్ లో కందుల మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయ మరియు అనుబంద శాఖలలో అమలులో ఉన్న అన్ని పథకాల గురించి ఆయన రైతులకు వివరించారు. అదేవిధంగా ఒకే పంటను సాగు చెయ్యకుండా పంట మార్పిడి ద్వారా ఆదాయన్ని ఇచ్చే పంటను కూడా రైతులు ఎన్నుకోవాలని కూడా ఆయన రైతులకు వివరించారు. రైతులు కావలసిన పసుముట్లు, ఎరువులు సరఫరా గురించి తెలియజేశారు.అలాగే రసాయనికి ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ వ్యవసాయం వల్ల కలిగే ప్రయోజనాల గురించి రైతులకు వివరిస్తూ సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు ఆసక్తి కనబరిచి సాగు చేయాలని ఆయన రైతులను కోరారు. రైతులు వద్ద ఏ యంత్రం పరికరాలు వాడుకలో ఉన్నాయి మరియు ఇంకా వారికి అవసరమైన యంత్ర పరికరాలు అవసర పడతాయో కూడా ఆయన రైతులను అడిగి తెలుకున్నారు. అదేవిధంగా రైతులకు అవసరం అయిన కంది, మిరప వంటి పంటల ను ప్రాసెస్ చేసి కంది పప్పు, కారం పొడి లాంటివి స్వయంగా తయారు చేసి మార్కెట్ చేసిన యెడల రైతులకు అధిక లాభాలు పొందవచ్చునని అందుకు సంబందించిన మినీ మిల్స్‌ను కూడా ప్రభుత్వం ద్వారా రాయితీ పై అందచేస్తారని వాటిని ఉపయోగించుకోని అదాయాన్ని పెంచుకోవాలని ఆయన రైతులను కోరారు. మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయ శాఖలో అమలులో ఉన్న అన్ని రకాల స్కీములు గురించి కంది మరియు వరి పంటల్లో తీసుకోవలసిన సస్య రక్షణ చర్యల గురించి తెలియజేశారు. పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు వేణు మాట్లాడుతూ ఆ శాఖలో ఉన్నటువంటి అన్ని రకాల పథకాల గురించి, మందులు గురించి తెలియజేశారు. దర్శి కెవికె శాస్త్రవేత్త వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఐదు సంవత్సరాలలో రైతును రాజును చేసేందుకు ఐదు విధానాలతో కార్య చరణ అమలు చేస్తున్నారని తెలియజేశారు. దీనిలో భాగంగా నీటి భద్రత రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగు సాగుకు నీరు అందించే విధంగా ప్రాజెక్టులు పూర్తి చేస్తారని తెలియజేశారు. మరియు డిమాండ్ పంటలు సాగు చేసుకోవాలని తెలియజేశారు. ఉద్యానవన అధికారి పొదిలి ధనలక్ష్మి మాట్లాడుతూ డ్రిప్పు, 90శాతం సబ్సిడీలో ఇస్తున్నామని హార్టికల్చర్‌కు సంబంధించిన అన్ని రకాల పథకాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొదిలి మండల తహసీల్దార్ కృష్ణా రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎఫ్ఎల్ఎన్ సర్వేతో ఉపాధ్యాయులు సతమతం

ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు కె.ఎర్రయ్య

విశాలాంధ్ర-మార్కాపురం : రాష్ట్ర ప్రభుత్వము ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల ప్రగతిని అంచనా వేసేందుకు డైట్ విద్యార్థుల ద్వారా ప్రతి ప్రాథమిక పాఠశాలలో 1 నుండి 5 తరగతుల వారికి నిర్వహిస్తుందని, అయితే సర్వర్ పనిచేయక ఒక్కొక్క విద్యార్థికి రెండు గంటల సమయం పడుతుందని ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు కె.ఎర్రయ్య ఆందోళన వ్యక్తం చేశారు. యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆయన బుధవారం పొదిలి మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారి నుండి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యా బోధన సర్వర్ సక్రమంగా పని చేయకపోవడం వలన టైమ్ వృధా అవుతుందని, కావున సర్వర్ వేగాన్ని పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ది మెగా పేరెంట్ సమావేశాల నిర్వహణకు అయ్యే ఖర్చు ప్రధానోపాధ్యాయులకు భారంగా ఉంటుందని ప్రభుత్వం ఇచ్చే నిధులు సరిపోవని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు మాజీ రాష్ట్ర కౌన్సిలర్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు డి రామదాసు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. దేశ నాయక్ మార్కాపురం మండల అధ్యక్షులు టీవి. రమణ పాల్గొన్నారు.

అకాడమిక్ ఇన్‌స్పెక్టర్ల ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని చిన్న మన గుండం ఎంపీపీ హెచ్చి పాఠశాల, తువ్వపాడులోని ఎంపీయుపి పాఠశాల, పేరారెడ్డి పల్లెలోని ఎంపీ యూపీపాఠశాల, తువ్వపాడు లోని ఎంపీ యూపీ పాఠశాల, నాగంపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకు ఈనెల 5వ తేదీ సాయంత్రం ఐదు గంటల్లోగా దరఖాస్తు చేసుకోవాలని, ఎంఈఓ 1 ఎస్ కే దాంగే షరీఫ్ ఎంఈఓ 2 బరిగే నర్సింహారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా పాఠశాలలో అకాడమిక్ ఇన్స్పెక్టర్ల పోస్టుల కోసం అర్హత ఉన్న అభ్యర్థులు వారి అకాడమిక్ ప్రొఫెషనల్ సర్టిఫికెట్లుతో అప్లికేషన్ కొనకనమిట్ల ఎంఈఓ కార్యాలయంలో సమర్పించవలసిందిగా కోరారు.

ప్రభుత్వం మద్దతు ధరకే ధాన్యాన్ని విక్రయించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరకే అమ్ముకోవాలని ఒంగోలు జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ (ఆత్మ) రత్న మంజుల, మండల ప్రత్యేక అధికారి, జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఏపీఎంఐపీ సిహెచ్ శ్రీనివాసులు అన్నారు. మండలంలోని వేముల గ్రామంలో జరిగిన రైతు సేవ కేంద్రాల వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల ద్వారా, సొసైటీల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు. ప్రభుత్వం మద్దతు ధర క్వింటాకు2389 రూపాయలుగా నిర్ణయించారు. రైతులు తమ పంటలను అమ్ముకోవాలంటే ఈ పంటలో తమ వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. పంటలకు కనీసం నాణ్యత ప్రమాణాలు ఉండేలా చూసుకోవాలన్నారు. మండలంలోని ముండ్లమూరు, పసుపుగల్లు, బొప్పూడి వారి పాలెం గ్రామాలలో సొసైటీలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎల్ లక్ష్మీనారాయణ, ఎంపీడీవో పి శ్రీదేవి, వ్యవసాయ అధికారి ఏ తిరుమలరావు, సొసైటీ అధ్యక్షులు పందుగుల శ్రీనివాసరెడ్డి, సీఈఓ నరసయ్య, వీ ఏ ఏ ఎం తిప్పే స్వామి, రైతులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలంలోని సామంతపూడి గ్రామం నందు గౌరవ జాయింట్ కలెక్టర్, డిస్ట్రిక్ట్ అడిషనల్ మేజిస్ట్రేట్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. రైతన్న మీకోసం వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొని సామంతపూడి రైతులకు రైతన్న మీకోసం కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. రాబోవు మూడు సీజన్లకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక తయారు చేయుటకు ఏ విధంగా దోహదపడుతుందో రైతులకు తెలియ పరిచారు. ఇందులో భూసార పరీక్షల ప్రాముఖ్యత, సేంద్రీయ వ్యవసాయం, విలువ ఆధారిత పంటలు సాగు గురించి వివరించి తద్వారా గ్రామ జివిఏ పెంచుటకు కావలసిన అంశాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డి లక్ష్మీ డిసిఓ, వరలక్ష్మి డిఎం, ఏం జయంతి బాబు ఏపీ దుబ్బాక అధ్యక్షులు, అమర గంగమ్మ సర్పంచి అమన నాగేశ్వరమ్మ ఎంపీటీసీ దారం నాగవేణి సుబ్బారావు ఏం సి చైర్మన్, నాలో చిట్టి పిచ్చయ్య పురపాలక సంఘం చైర్మన్, తహసిల్దార్ శ్రవణ్ కుమార్, ఎంపీడీవో, గ్రామ రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులు..తల్లి దండ్రులు

మాక్ మెగా పేరెంట్ టీచర్స్ ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : జిల్లా కలెక్టర్, విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు జిల్లాలో అత్యధిక విద్యార్థులు చదువుతున్న పాఠశాలల్లో కేవలం ఆరు పాఠశాలల్లో మాక్ మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ నిర్వహించమని కోరారని, అందులో మన పాఠశాల ఉండడం మనకు గర్వ కారణం అని, అందులో భాగంగా కేవలం విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులుగా, విద్యార్థుల తల్లిదండ్రులుగా వివిధ పాత్రలను పోషిస్తూ మాక్ మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం నిర్వహించడం జరిగిందని బాలుర ఉన్నత పాఠశాల మార్కాపురం ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్ర శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి విద్యార్థులు ప్రముఖ పాత్ర వహిస్తూ ప్రధానోపాధ్యాయులుగా లోహిత్, కలెక్టర్‌గా అబ్దుల్ కరీం, స్థానిక శాసన సభ్యులుగా కార్తీక్, మార్కాపురం సబ్ కలెక్టర్ గా నరసింహ మరియు తొమ్మిది,పదవ తరగతి చదివే విద్యార్థులు ఉపాధ్యాయులుగా, తల్లిదండ్రులుగా పాల్గొని కార్యక్రమాన్ని ఎంతో ఆహ్లాదంగా, ఆనందంగా, ఉత్సాహ భరిత వాతావరణంలో విజయవంతం చేసారు.

దివ్యాంగ విద్యార్థుల..రాయితీలపై అవగాహన

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండల కేంద్రమైన మండలం విద్యావనరుల కేంద్రం నందు బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారుల ఆధ్వర్యంలో భవిత కేంద్రం ఐఈఆర్ పి.రంజిత్ నిర్వహించారు. దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు డ్రాయింగ్ వంటి పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సమావేశంలో ఎంఈఓ 1 ఎంవీ భాస్కర్ సార్ మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థుల హక్కులు ప్రభుత్వ సదుపాయాలను గురించి వివరించారు. ఎంఈఓ 2 ఎంజె ఇందిరా ప్రసాద్ మేడం మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ రాయితీ సౌకర్యాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఉమ్మడివరం ఎంపియుపిఎస్ స్కూల్ అసిస్టెంట్ రూపుల్ నాయక్ సార్ దివ్యాంగ విద్యార్థులకు, తల్లిదండ్రులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. అలాగే పుల్లలచెరువు ఎంఆర్సి సిబ్బంది డేటా ఎంట్రీ ఆపరేటర్ సుబ్బారెడ్డి సహకారంతో దివ్యాంగ విద్యార్థులకు పలు బహుమతులు స్పాన్సర్ చేశారు. మండల విద్యాశాఖ అధికారి ఎంవీ భాస్కర్, ఇందిరా ప్రసాద్ రంజిత్, స్పెషల్ ఎడ్యుకేటర్స్ సోమ్లా నాయక్, నరసింహ రావు, ఎంఆర్సి సిబ్బంది సత్యం, సుబ్బారెడ్డి, ఫిజియో తెరపిస్ట్ డాక్టర్ అంకారావు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం వేడుకలు బుధవారం యర్రగొండపాలెంలోని వినుకొండ రోడ్ నందు గల గౌతమి కళాశాల యందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల యందు విద్యాను అభ్యసిస్తున్నటు వంటి వికలాంగ విద్యార్థులకు కళాశాలలో క్రీడలను నిర్వహించడం జరిగింది. అనంతరం వికలాంగ విద్యార్థుల చేత కేక్ కటింగ్ చేపించి విద్యార్థుల బహుమతులను అందించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సపాల్ త్రిపురారెడ్డి మాట్లాడుతూ సమాజంలోని దివ్యాంగుల హక్కులను, గౌరవాన్ని ప్రోత్సహించడం, వారి శ్రేయస్సు గురించి అవగాహన పెంపొందించడం, ఈ ప్రపంచ వికలాంగల దినోత్సవ ప్రధాన లక్ష్యం అని తెలియజేశారు. శారీరక వైకల్యం ఉన్నప్పటికి వారి ఆలోచనలు సామర్థ్యం ప్రతిభ అపారమయినవని వారిని సమాజంలో భాగం చేయాలని ఆయన గుర్తు చేసారు. దివ్యాంగుల పట్ల సానుభూతి కాకుండా, వారికి సమాన అవకాశాలు, గౌరవప్రదమైన జీవనం కల్పించడం మన అందరి సామాజిక భాధ్యత అని విద్యార్థులకు గుర్తు చేసాడు. వ్యక్తులు మనిషిని చూడాలి గాని మనిషిలోని అవిటితనాన్ని కాదని, మనిషి కళకి అవిటితనం అడ్డుకాదని, ఆత్మస్థైర్యం అనేది వ్యక్తిని ఉన్నత స్థాయికి చేర్చుతుందని తెలియజేస్తూ, స్టీపెన్ హాంకింగ్ తన 21 వ ఏళ్ల వయసులో నాడి సంబంధిత వ్యాది సోకి శరీరం చచ్చుబడి పోయినప్పటికి, తన పట్టుదల, ఆత్మస్థైర్యంతో ప్రంపంచం మెచ్చిన సైద్దంతిక శాస్త్ర వేత్తగా ఎదిగాడని ఆయనలా మీరు ప్రపంచ స్థాయికి ఎదగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మానవసేవే మాధవసేవ

విశాలాంధ్ర - సింగరాయకొండ : మానవసేవే మాధవసేవ, ప్రతి మనిషి సేవా దృక్పథం అలవర్చుకోవాలని, దివ్యాంగులలో ఆత్మస్థైరం పెంపొందించాలని, అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా, బుధవారం శింగరాయకొండ ఆర్ ఎస్ పాఠశాల భవిత కేంద్రం నందు ఘనంగా నిర్వహించిన సభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఉపాధ్యాయులు ఐఈఆర్పి రామిరెడ్డి అన్నారు. ఈ నేపథ్యంలో శింగరాయకొండ మండలం శానంపూడి గ్రామ వాస్తవ్యులు, మద్దసాని శేషయ్య కుమార్తె మద్దసాని వెంకట రమాదేవి (14) ఊళ్ళపాలెం గ్రామ వాస్తవ్యులు, గంపాల శ్రీనివాసరెడ్డి కుమారుడు నూతన్ రెడ్డి (10)లకు పుట్టుకతోనే రెండు కాళ్లు బలహీనంగా ఉండటం వలన ఇప్పుడు కూడా నడిచే పరిస్థితి లేనందున వారిద్దరికి శింగరాయకొండ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో, వీల్ చైర్లను బహుకరించడం జరిగింది. వివిధ పాఠశాలలో సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేసి భోజన వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో శింగరాయ కొండ రిటైడ్ ఎంపీడీఓ రమేష్ బాబు, గుంజి రమణయ్య, ఊళ్ళపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, మానవత శింగరాయకొండ మండల శాఖ కమిటీ సభ్యులు గుంటక రామలక్ష్మమ్మ,యం వి రత్నం, కోటపాటి నారాయణ, సిహెచ్. సుధాకర్ రెడ్డి, జేడి వెంకట సుబ్బారావు, మహంకాలి నరసింహారావు, బి పూర్ణచంద్రరావు, సుబ్బారెడ్డి, షేక్ అబ్దుల్ అజీమ్ పాల్గొన్నారు.

విద్యార్థుల తాగునీటి సమస్యకు పరిష్కారం

జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ ఉదారం

విశాలాంధ్ర-మార్కాపురం : స్థానిక ఐటిఐ కాలేజీలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి జీజస్ లవ్స్ మినిస్ట్రీస్ ఉదారంతో బుధవారం డీప్ బోర్ వేయడం జరిగింది. మార్కాపురం ఐటిఐ కాలేజీలో విద్యార్థులు త్రాగునీటి సమస్యతో బాధపడుతున్న విషయాన్ని ఐటిఐ కాలేజ్ ప్రిన్సిపాల్ బి.వాసుబాబుతో పాటు కళాశాల స్టాఫ్ జీజస్ లవ్స్ మినిస్ట్రీస్ డైరెక్టర్ బిషప్ రెవరెండ్ డాక్టర్ గుర్రం శేఖర్ దృష్టికి తీసుకొని రావడంతో, త్రాగునీటి సమస్య ఆవశ్యకత తెలిసిన జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ డైరెక్టర్ గుర్రం శేఖర్ నీటి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కళాశాలలో విద్యార్థుల తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని భావించిన జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ డైరెక్టర్ గుర్రం శేఖర్ బోరు బండిని తీసుకొని వచ్చి ఐటిఐ కళాశాలలో డీప్ బోర్ వేయించడం జరిగింది. మొదట ఐటిఐ ప్రిన్సిపల్ బి.వాసు బాబు బోరు బండిని ప్రారంభించారు. అనంతరం డిప్ బోర్ ద్వారా సమృద్ధిగా నీరు రావడంతో జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ యాజమాన్యం, కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. డీప్ బోరుకు కావలసిన మోటారు, ప్యానెల్ బోర్డు, పైపులు వెంటనే బిగిస్తామని జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ ట్రెజరర్ శ్రీమతి సునీత రూత్ బెన్ని తెలిపారు. కళాశాలలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాల్సిందిగా కోరుతూ అడిగిన వెంటనే తమ సమస్యను కాదనక కళాశాలలో డీప్ బోరు వేసిన జీజస్ లవ్స్ మినిస్ట్రీస్ డైరెక్టర్ గుర్రం శేఖర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ స్టాఫ్, విద్యార్థులు, జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ కో-ఆర్డినేటర్ ఎం.ఎస్.విజయ్ కుమార్, సూపర్ వైజర్స్ దిలీప్ కుమార్, ఓబులేసు పాల్గొన్నారు.

రైతన్న మీకోసం వర్క్‌షాప్

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు మండలం పరిధిలోని 17 రైతు సేవా కేంద్రాలలో నవంబర్ నెల 24 నుంచి 29 వ తేదీ వరకు 6 రోజుల పాటు రైతన్న మీకోసం కార్యక్రమం వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని వ్యవసాయాధికారి యుగంధర్‌రెడ్డి తెలిపారు. అందులో భాగముగా బుధవారం అన్ని గ్రామ స్థాయిలో రానున్న సీజన్లలో తుది ప్రణాళికను తయారుచేయుటకు రైతులతో అన్నీ గ్రామాలలో రైతన్న మీకోసం వర్క్ షాప్ గ్రామ సభలను ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే రైతన్న వర్క్ షాప్ కార్యక్రమము గురించి ముఖ్య మంత్రి ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులు వీక్షించుటకు అన్నీ గ్రామాల రైతు సేవా కేంద్రాలలో ఏర్పాట్లు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు. అనంతరం గ్రామాల వారీగా తుది ప్రణాళికను తయారుచేయుటకు రైతులతో వర్క్ షాప్ సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమలో భాగంగా యం.నిడమానూరు గ్రామము నందు ముఖ్య అతిథిగా ఒంగోలు సహా వ్యవసాయ సహాయకులు బి.రమేష్ బాబు అలాగే ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వి.సుభాషిణి, మార్క్ ఫెడ్ డి.యం హరికృష్ణ తదితరులు పాల్గొని స్థూల ఆదాయాన్ని పెంచుటకు అవసరైన సాంకేతిక సలహాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ అధికారిని డాక్టర్ ధనలక్ష్మి, ఆత్మ బి.టి.యం కృష్ణ గ్రామ వ్యవసాయ సహాయకులు పి.భరత్ కుమార్, ఎంపీఓ శ్రావణి, గ్రామ రెవిన్యూ అధికారి మహేశ్వరావు, పశు సంవర్ధక సహాయకులు పి.శేకర్, ప్రకృతి వ్యవసాయ ఐసీఆర్‌పి శ్రుతి,గ్రామ నాయకులు కాకుమాని శ్రీకాంత్ గారు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా క్రిస్టియన్ చర్చి కౌన్సిల్‌ని ఏపీలో విస్తృతం చేస్తాం

విశాలాంధ్ర-దర్శి : ఆల్ ఇండియా క్రిస్టియన్ చర్చి విశాలాంధ్ర దర్శికౌన్సిల్ (ఏఐసిసిసి) కార్యకలాపాలను ఆంధ్రప్రదేశ్ అంతటా విస్తరింప చేస్తామని ఏఐసిసిసి చైర్మన్ బిషప్ మోహన్ దాస్ అన్నారు. ఆలిండియా క్రిస్టియన్ చర్చి కౌన్సిల్ ప్రకాశం జిల్లా సర్వసభ్య సమావేశం బుధవారం దర్శిలో వెంకటేశ్వర కళ్యాణమండపంలో జరిగింది. ఏఐసీసీసి రాష్ట్ర కోఆర్డినేటర్ ఎండ్లూరి ఆదామ్ బాబు, యూత్ కోఆర్డినేటర్ బలబద్ర సురేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బిషప్ మోహన్ దాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్లో ఉన్న పాస్టర్లకు డినామినేషన్ బేధం లేకుండా ఏఐసీసీ బాసటగా నిలుస్తుందన్నారు.ప్రకాశం జిల్లా దర్శి లో ఆల్ ఇండియా క్రిస్టియన్ చర్చి కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆర్డినేటర్ ఎల్లూరి ఆదామ్, స్టేట్ యూత్ సెక్రటరీ బలబద్ర సురేష్ అధ్యక్షతన ప్రకాశం జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది. ఇందులో భాగంగా ఏఐసీసీసీ తరపున ప్రకాశం జిల్లా కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది 400 మంది పాస్టర్లకు బట్టలు పంచడం జరిగినది ఏఐసిసిసి ఆంధ్రప్రదేశ్ క్యాలెండర్ ఆవిష్కరణ జరిగినది. 700 మంది పాస్టర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

'పది' స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర -చీమకుర్తి : చీమకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ చీమకుర్తి ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్‌ను బుధవారం పంపిణి చేశారు. రోటరీ క్లబ్ ఆఫ్ చీమకుర్తి అధ్యక్షులు తోగటి శ్రీను, మరియు తొగటి మస్తాన్ రావు ఆర్థిక సహకారంతో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థులకు 600 మందికి పదో తరగతి సులభంగా పాస్ కావడానికి వీలుగా యూటీఎఫ్ టెన్త్ క్లాస్ స్టడీ మెటీరియల్ అందించడం జరిగింది. ఇందులో భాగంగా మన ప్రభుత్వ పాఠశాల చీమకుర్తి నందు 106 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. వి.ఎస్.కుమార్, అధ్యక్షులు వహించారు ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి డివిఎల్ నరసింహారావు కే శివాజీ రోటరీ క్లబ్ ఆఫ్ చీమకుర్తి అధ్యక్షుడు తొగట శ్రీను,సెక్రటరీ పారెళ్ళ శ్రీనివాసరావు,కాంప్లెక్స్ సెక్రటరీ రోటరీ మాజీ సెక్రెటరీ అంబటి వీరారెడ్డి, మాజీ అధ్యక్షులు పోకూరి రామకృష్ణారెడ్డి,గుండా చిన్న వెంకటేశ్వర్లు,మాజీ సెక్రటరీ ముప్పూరి చలమయ్య, పిల్లి ఆదినారాయణ రెడ్డి, పాల్గొన్నారు. అంతేకాకుండా ఒకటి శ్రీను మాట్లాడుతూ విద్యార్థులు ఉద్దేశించి చదువు చాలా విలువైనది ఈ మెటీరియల్ ఉపయోగించుకొని పాఠశాలలో పదవ తరగతి రాస్తున్న ప్రతి విద్యార్థి పాస్ కావాలని అత్యధిక మార్కులు తెచ్చుకోవాలని పాఠశాలకు మీ తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రోటరీ క్లబ్ వారికి ధన్యవాదాలు తెలిపారు.

సమన్వయంతో పనిచేసి..అభివృద్ధికి కృషి చేయాలి

ఎమ్మెల్యే డాక్టర్ 'ఉగ్ర'

విశాలాంధ్ర - పామూరు : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయముతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని, పార్టీలక తీతంగా సంక్షేమ పథకాలను అందజేయాలని కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. బుధవారం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం స్థానిక మండల పరిషత్ సమావేశం మందిరములో ఎంపీపీ గంగసాని లక్ష్మీ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలకు మార్చురీ గది, బాత్రూమ్స్ వగైరా మంజూ రయ్యాయని త్వరలో నిర్మాణాలు చేపడతారని అన్నారు. అవసరమైన పరికరాలను గుర్తించి తమ దృష్టికి తెస్తే మంజూరు చేయిస్తానని డాక్టర్ ప్రవీణాను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామచంద్రుని వాసుదేవ రావు, పట్టణ రెండవ ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ పాల్గొన్నారు.

స్వామిత్వ సర్వేకు సహకరించాలి

ఎంపీడీవోఎల్ బ్రహ్మయ్య

విశాలాంధ్ర-పామూరు : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్వామిత్వ సర్వేకు సహకరించాలని ఎంపీడీవో ఎల్.బ్రహ్మయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రమైన పామూరు పట్టణంలోని అంకాలమ్మ వీధిలో స్వామిత్వ గ్రామసభ సర్పంచ్ అల్లూరి రాగమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో షేక్ హజరత్ ఆలీ, పంచాయతీ డిపార్ట్మెంట్ ఆఫీసర్ జీవి అరవింద, ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్, బిజెపి నాయకులు కొండిచెట్టి వెంకటరమణయ్య పాల్గొన్నారు.

చిల్ల చెట్లు తొలగింపు

విశాలాంధ్ర-దొనకొండ: దొనకొండ మేజర్ పంచాయతీలోని ఏబీయం చర్చ్ పక్కన, ఓబ్బాపురం, గుట్టమీదపల్లి వీధులలో పెరిగిన చిల్లచెట్లు, పిచ్చిమొక్కలను వైసీపీ నాయకులు బత్తుల వెంకటసుబ్బయ్య యాదవ్ బుధవారం జేసీబీతో శుభ్రం చేయించారు. సుబ్బయ్యయాదవ్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు వీధుల వెంట విపరీతంగా పెరిగిన చిల్లచెట్లు, పిచ్చి మొక్కలను తొలగించాలంటూ పంచాయతీ వారికి విన్నవించినా స్పందించలేదని స్థానికులు తెలపటంతో దఫాల వారీగా ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. విష పురుగులకు నిలయంగా మారిన వీధులు శుభ్రం చేయటంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులు ఇండ్ల శ్రీనివాసులు, సయ్యద్ ముజాయిద్, పాపా, పిక్కిలి అంకయ్య, గుంటు జాకోబు, టి.మదన్ తదితరులున్నారు.

విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండల కేంద్రమైన సంతనూతలపాడు గురుకుల పాఠశాల నందు విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా విద్యార్థులకు క్యారమ్స్ డ్రాయింగ్ రన్నింగ్ నృత్యం పోటీలు నిర్వహించారు. గెలుపు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసి ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి తన్నీరు శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రికెట్ కిరణ్ కుమారి ఆమె తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే మహిళా ఛాంపియన్షిప్ సాధించిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకారెడ్డి ఇంచార్జ్ ప్రిన్సిపల్ విక్టర్ అట్లూరి రామారావు డేటా ఎంట్రీఆపరేటర్ రమాదేవి ఎస్ ఎస్ కే సి ఎం జడ్పీహెచ్ఎస్ స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ ఎం షారోన్ రాణి ఐఆర్‌పిజి అరుణ కుమారి విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మెగా పేరెంట్స్ సమావేశంపై దిశానిర్దేశం

విశాలాంధ్ర - సంతమాగులూరు : ఈనెల 5న అన్ని ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్స్ సమావేశాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని చీరాల డిప్యూటీ డీఈవో జి.గంగాధర్ ఉపాధ్యా యులకు దిశానిర్దేశం చేశారు.బుధవారం ఆయన సంతమా గులూరు మండలం ఏల్చూరు జడ్పీ హెచ్ఎస్ స్కూలును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా పాఠశాలలో తరగతి గదులను సందర్శించి,ఉపాధ్యాయుల బోధనలు చేస్తున్న విధానాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకు న్నారు. అదేవిధంగా స్కూల్లో ఉన్న మౌలిక సదుపాయాలపై హెచ్ఎం మాధవితో మాట్లాడారు.పేరెంట్స్ సమావేశంలో కాంప్లెక్స్ ఛైర్మన్,సభ్యులు,తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం మధ్యాహ్న భోజనం పథకాన్ని విద్యార్థులతో కలిసి రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పుచ్చకాయల పేరయ్య పాల్గొన్నారు.

విశాలాంధ్ర

బాపట్ల జిల్లా

ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర - అద్దంకి : అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను బుధవారం స్థానిక భవిత కేంద్రంలో ఘనంగా నిర్వహించా రు.ఎంఈఓ కెవి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు అన్ని రంగాలలో బాగా రాణిస్తున్నారని వారికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందిస్తే ఇంకా వారు అభివృద్ధి చెందుతారన్నారు. భవిత కేంద్రంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తున్నారన్నారు.అద్దంకి భవిత కేంద్రం ఉమ్మడి ప్రకాశంలో మోడల్ కేంద్రంగా అభివృద్ధి చెందిందన్నారు.అనంతరం సాంస్కృతిక పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ధనలక్ష్మి,ఐఈఆర్టీ ఉపాధ్యాయులు కొంగల శ్రీనివాసరావు,సిఆర్పి గురవయ్య పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాన్ని జేసీ భావన సందర్శన

విశాలాంధ్ర - రేపల్లె : మండలంలోని బేతపూడి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రంను జిల్లా జాయింట్ కలెక్టర్ భావన సందర్శించారు.గ్రామ వ్యవసాయ సహాయకుని కొనుగోలు కేంద్రంలో నమోదైన రైతులు వివరాలు,అక్కడున్న పరికరాలు యొక్క పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులతో మాట్లాడుతూ వారి యొక్క ఇబ్బందులు గురించి మాట్లాడారు. తేమ శాతం 17-25 వరకు కూడా రైతు సేవ కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామని,రైతు సేవ కేంద్రంలకు తరలించి రైతులు ధాన్యమును అమ్ముకోవాలని తెలిపారు.అలాగే వర్షంలో తడవకుండా టార్పాల పట్టాలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎన్.రామలక్ష్మి,వ్యవసాయ అధికారి మహేష్ బాబు,తాసిల్దార్ శ్రీనివాసరావు, గ్రామ వ్యవసాయ సహాయకుడు శివకృష్ణ,వీఆర్వో వెంకటేశ్వర్లు,రెవెన్యూ, వ్యవసాయ అధికారులు,రైతులు పాల్గొన్నారు.

5,6వార్డుల్లో కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం రేపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ గణేష్ నాయకత్వంలో రేపల్లె పట్టణ 5,6 వార్డుల్లో సేవ్ మెడికల్ కాలేజ్ కార్యక్రమంలో భాగంగా కోటి సంతకాల సేకరణ వైసీపీ వార్డ్ కన్వీనర్లు,కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ కోటి సంతకాల సేకరణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చిమట బాలాజీ,టౌన్ కన్వీనర్ కరేటి శేషగిరిరావు,చిత్రాల ఓబేదు,సముద్రాల ప్రభు కిరణ్,నీల కోటేశ్వరావు,గోరికపూడి విజయానంద్,కృష్ణారెడ్డి, సైకం ఫణీంద్ర,7వ వార్డు ఇంచార్జ్ సజ్జా పద్మావతి,బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు చదలవాడ శ్రీనివాసరావు,రేపల్లె నియోజకవర్గం మహిళా విభాగం కన్వీనర్ వీసం నాగలక్ష్మి,లియాకత్ భాష,పట్టెం శ్రీనివాసరావు, షేక్ అబ్దుల్ కుద్దూస్,ఎస్కె గౌస్ బాషా,ఎస్కె ఖాదర్ భాష తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా హనుమత్ వ్రతం

విశాలాంధ్ర - అద్దంకి : సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో బుధవారం హనుమత్ వ్రతం అత్యంత వైభవంగా జరిగింది.పలు జిల్లాల నుంచి హనుమాన్ మాలాధారణ దీక్షాపరులు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి ఇరుముడులు చెల్లించుకున్నారు.భక్తుల పెద్ద ఎత్తున ప్రసన్నాంజనేయ స్వామి వ్రతంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానం తరపున భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ చుండూరు మురళి సుధాకర్,ఈవో తిమ్మనాయుడు హనుమత్ వ్రతంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

టీడీపీ బలోపేతానికి కృషి చేయాలి: శ్రీనివాసరావు

విశాలాంధ్ర - రేపల్లె : తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి నాయకులు,కార్యకర్తలు నడుం బిగించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు.బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశానుసారం తెలుగుదేశంపార్టీ వార్డ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు,క్లస్టర్,యూనిట్, అనుబంధ సంఘాల నాయకులతో,పార్టీ సంస్థాగత కార్యకలాపాల దిశా-నిర్దేశం కార్యక్రమం జరిగింది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,కేడబ్ల్యుడి ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పంతాని మురళీధరరావు,దుర్గ మల్లేశ్వరస్వామి దేవస్థాన పాలకమండలి సభ్యులు జీవి నాగేశ్వర రావు,పట్టణ పార్టీ అధ్యక్షులు మేకా రామకృష్ణ తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు ఆదాయం పెంచడమే ప్రభుత్వ ఉద్దేశ్యం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలో రైతన్న మీకోసం వర్క్ షాప్‌ను రైతు సేవా కేంద్రాల్లో నిర్వహించారు.గవినివారిపాలెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి.నిర్మలాదేవి పాల్గొన్నారు.ఆమె మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047కు ఆంధ్రప్రదేశ్‌ను ప్రగతి పథంలో ముందుకు నడిపించి రైతుల తలసరి ఆదాయాన్ని పెంపొందించాలన్న లక్ష్యంతో ప్రతి ఎకరాకు సాగునీరు అందించి,డిమాండ్ ఆధారిత పంటలను రైతులతో సాగు చేయించి అన్ని విధాలుగా రైతుకు భరోసా కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ కె.గోపికృష్ణ మాట్లాడుతూ పంటల విలువ పెరగాలంటే డిమాండ్ ఆధారిత పంటలు వేసుకోవాలని తెలిపారు.కాఫీ,కోకోనట్,కోకోవా వంటి పంటలకు ప్రాధాన్యతనిస్తూ, ఉత్పత్తులకు వాల్యూ ఎడిషన్ ఇస్తూ ప్రపంచ స్థాయి డిమాండ్‌ను క్రియేట్ చేస్తూ ఫుడ్ ప్రాసెసింగ్‌కు ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందని తెలిపారు.తోటవారిపాలెం గ్రామంలో రైతు సేవ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో చీరాల ఎంపీడీవో విజయ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌కు సత్కారం

విశాలాంధ్ర - సంతమాగులూరు : కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన నామినేటెడ్ పోస్టుల భర్తీలో భాగంగా ఆంధ్రప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా జనసేన నాయకులు కల్యాణం శ్రీనివాసరావు (కేకే) నియమితులయ్యారు.ఈమేరకు ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి, అద్దంకి నియోజకవర్గ నాయకులు చల్లా వెంకటకృష్ణారావు పలువురు జనసైనికులతో కలిసి మంగళగిరిలో ఆయనను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా శ్రీనివాసరావుకు శాలువా కప్పి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు స్వీకరించాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో అద్దంకి జనసేన నాయకులు పూర్ణచంద్రరావు,సంతమాగులూరు మండల జనసైనికులు కరుణాకరణ్, షేక్ మీరావాలి పాల్గొన్నారు.

దివ్యాంగులపై వివక్ష చట్టపరంగా నేరం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బాపట్ల మండల న్యాయ సేవా అధికార సంస్థ ఛైర్మన్ జిల్లా జడ్జి కే.శ్యాం బాబు ఆదేశాల మేరకు బాపట్ల పట్టణ మునిసిపల్ మార్కెట్ ఎలిమెంటరీ స్కూల్‌లో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు.బాపట్ల మండల న్యాయ సేవా అధికార సంస్థ ప్యానల్ అడ్వకేట్ దగ్గుమల్లి కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచంలో దివ్యాంగుల గుర్తింపు 21 రకాల దివ్యాంగులను చట్టబద్ధంగా గుర్తించారన్నారు.ప్రభుత్వ ఉద్యోగాల్లో 4శాతం రిజర్వేషన్ కల్పించారని,రహదారులు,భవనాలు,బస్సులు,రైల్వేలు దివ్యాంగులకు అనుకూలంగా ఉండాలని,దివ్యాంగులపై వివక్ష చట్టపరంగా నేరం అన్నారు.న్యాయస్థానాలలో దివ్యాంగుల సమస్యలు త్వరగా పరిష్కరించాలని ప్రతి సంస్థలో దివ్యాంగులకు సమాన అవకాశాల విధానం తప్పనిసరి అన్నారు.ఈ కార్యక్రమానికి భవిత సెంటర్ డీజీ.కరుణ కుమారి,ఎలిమెంటరీ పాఠశాల ఉపాధ్యాయులు ఖాసీం బాబు,జి.ముక్తేశ్వరరావు,ఎమ్.రేవతి, మహబూబ్ సుభాని,పారా లీగల్ వాలంటరీ నల్లమోతు శామ్యూల్ జాన్సన్‌లు తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని మోటార్ సైకిలిస్టు దుర్మరణం

విశాలాంధ్ర - సంతమాగులూరు : మోటార్ సైకిల్‌పై వెళ్తున్న ఓ వ్యక్తిని అశోక్ లైలాండ్ లారీ ప్రమాదవశాత్తు ఢీకొట్టిన సంఘటన సంతమాగులూరు మండలం పుట్టావారిపాలెం (అడ్డరోడ్డు)లోని నాలుగు రోడ్ల కూడలి వద్ద బుధవారం చోటుచేసుకుంది.ఈ ప్రమాదంలో మోటార్ సైకిలిస్టు లారీ వెనుక టైర్లు కిందపడి తల నుజ్జు నుజ్జయింది.స్థానికుల సమాచారం ప్రకారం పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం అచ్చయ్యపాలెం గ్రామానికి చెందిన జాస్తి నాగయ్య అలియాస్ నాగేశ్వరరావు (55) తన మోటార్ సైకిల్ మరమ్మతుల కోసం అడ్డరోడ్డు వచ్చినట్లు తెలుస్తోంది.తిరుగు ప్రయాణంలో లారీ ప్రమాదానికి గురయ్యారని భావిస్తున్నారు.దీనిపై అందుకున్న సంతమాగులూరు పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు.వాహనాలు రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు. మృతుడు నాగయ్య వివరాలను ఆరా తీస్తున్నారు.పూర్తి వివరాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.

దివ్యాంగుల హక్కులు ప్రభుత్వ బాధ్యత

బత్తుల శ్యామ్యూల్

విశాలాంధ్ర - చీరాల : ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ కార్యాలయంలో బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శ్యామ్యూల్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దివ్యాంగుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఇండ్ల ఓబులేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల హక్కులు ప్రభుత్వ బాధ్యత అత్యంత కీలకమని, వికలాంగులు సమాజంలో భాగం మాత్రమే కాక,సమాజ నిర్మాణంలో ముఖ్య శక్తి అని,వికలాంగులు రోజువారీ జీవనంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వారు కలిగి ఉండాల్సిన హక్కులు,ప్రభుత్వం ఆ దిశగా చేపట్టవలసిన కర్తవ్యాలపై ఆయన విశ్లేషణాత్మకంగా మాట్లాడారు.వికలాంగుల హక్కుల చట్టం-2016 ప్రకారం వారికి అందవలసిన విద్య,ఉపాధి, వైద్యం,రవాణా,సామాజిక గౌరవం వంటి సేవలు సమగ్రంగా అమలవ్వాల్సిన అవసరం ఉందని ఆయన గుర్తు చేశారు.హక్కులు ఇవ్వడం మాత్రమే కాదు,అవి సులభంగా అందుకునేలా వ్యవస్థలు మారాలి అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి భక్తుల శ్యామ్యూల్ మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్‌ను ద్రవ్యోల్బణం దృష్ట్యా పెంచి సమయానికి అందించాలి, విద్యా, నైపుణ్యాభివృద్ధి కోసం ప్రత్యేక కోచింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి, వికలాంగుల సామర్థ్యాలు వెలుగులోకి రావాలంటే ప్రభుత్వం ప్రత్యేక సహాయక వ్యవస్థలను బలపరచాలని డిమాండ్ చేశారు.ప్రతి మండలంలో పునరావాస కేంద్రాలు, థెరపీ సేవలు,ప్రత్యేక రవాణా సదుపాయాలు కల్పించడంతో పాటు పెన్షన్,చికిత్స,ఉపాధి అవకాశాల్లో విస్తృతమైన మార్పులు తీసుకురావాలని నేతలు కోరారు. వికలాగుల సమస్యలను అధిగమించడానికి ప్రభుత్వం,సమాజం కలిసి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ హరిహరరావు,ఎన్.దత్తాత్రేయ,పి.సునీత జిల్లా ప్రధాన కార్యదర్శి,నాయక్ జిల్లా అధ్యక్షులు,నాగూర్ వలి ఉపాధ్యక్షులు, నాగేశ్వరరావు కోశాధికారి,షేక్ కరీం,పోలయ్య,బ్రహ్మం,కార్మిక సంఘ నాయకులు,సభ్యులు పాల్గొన్నారు.

దివ్యాంగులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

రసాలయ అధినేత డాక్టర్ కోడె గౌరీ శంకర్

విశాలాంధ్ర - రేపల్లె : దివ్యాంగులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని,ప్రభుత్వాలు కల్పిస్తున్న వివిధ సంక్షేమ ఫలాలను అందుకుని అధైర్య పడకుండా తమ జీవన విధానాలను కొనసాగించాలని రసాలయ అధినేత డాక్టర్ కోడె గౌరీ శంకర్ అన్నారు.బుధవారం స్థానిక విశ్వశాంతి రెసిడెన్షియల్ పాఠశాల ప్రాంగణంలో అరుణశ్రీ వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ గౌరీ శంకర్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగులకు విద్యా,ఉద్యోగ,రైల్వే, బ్యాంకింగ్, విద్యుత్, హెల్త్,ఆర్టీసీ తదితర ప్రభుత్వ రంగాలలో రిజర్వేషన్ సౌకర్యం కల్పించి దివ్యాంగులను అన్ని విధాల ఆదుకుంటుందని,విద్య ద్వారానే దివ్యాంగులు అభివృద్ధి చెందగలరని ప్రతి ఒక్క దివ్యాంగి కష్టపడి ఉన్నత చదువుల కోసం తమ లక్ష్యాలను చేరుకోవాలని దివ్యాంగులకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ రేపల్లె పట్టణ అధ్యక్షుడు మేక రామకృష్ణ మాట్లాడుతూ దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం ద్వారా అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందజేస్తున్నారని అర్హులైన దివ్యాంగులకు రేషన్ కార్డులు గాని,పెన్షన్లు గాని తదితర సమస్యలు ఉంటే రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ద్వారా మీ సమస్యలను పరిష్కరిస్తామని రామకృష్ణ దివ్యాంగులకు హామీ నిచ్చారు.

ఈ కార్యక్రమంలో రేపల్లె డిప్యూటీ తాసిల్దార్ టీ.నిరంజన్ బాబు, సిఐటియు నాయకులు సిహెచ్ మణిలాల్,రాష్ట్ర దివ్యాంగుల నాయకుడు నీలా జోజి బాబు, అరుణశ్రీ వికలాంగుల సేవ సంఘం అధ్యక్షుడు జానం మురళీకృష్ణ,సభ్యులు ఎస్కే ఖాదర్,మేక ఉమామహేశ్వరరావు,పి.గౌతమ్ బుద్ధ,డి. గోపీనాథ్,ఎన్. ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ విద్య పట్ల యువత ఆసక్తి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ప్రపంచీకరణ వలన వ్యవసాయ విద్య ప్రాముఖ్యత మరింత పెరిగిందని,భారతీయ వ్యవసాయ రంగం మీద దీని ప్రభావం ఆశాజనకంగా ఉందని,అందుకే నేటి యువత వ్యవసాయ విద్య పట్ల ఆసక్తిని చూపిస్తు న్నారని,ముఖ్యంగా విద్యార్థినులు ఈ కోర్సులో చేరి పట్టభద్రులవుతూ ఉన్నత ఉద్యోగాలను సాధిస్తున్నారని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూన రాణి అన్నారు. భారతదేశ మాజీ కేంద్ర వ్యవసాయ మంత్రి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ జన్మదినోత్సవాన్ని పురస్కరించు కుని వ్యవసాయ కళాశాలలోని అగ్రిదీక్ష హాల్‌లో నిర్వహించబడిన జాతీయ వ్యవసాయ విద్యా దినోత్సవంలో వ్యవసాయ కళాశాలలోని వివిధ విభాగాల గురించి విద్యార్థులకు వ్యవసాయ విద్య యొక్క ప్రాముఖ్యత గురించి ఆమె వివరిస్తూ అన్నదాతకు ఉపకరించడమే కాక భారత ఆర్థికాభివృద్ధికి తోడ్పడే వ్యవసాయ విద్యా ప్రమాణాల విషయంలో బాపట్ల వ్యవసాయ కళా శాల ముందంజలో ఉందన్నారు.వ్యవసాయ విస్తం ణ విభాగాధిపతి,ఎన్.ఎస్.ఎస్ యూనిట్-1 ప్రో గ్రాం అధికారి ప్రొఫెసర్ డాక్టర్ ఎం.రమాదేవి వ్యవసాయ విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ వ్యవసాయ విద్యను అనుసరించడం గురించి విద్యార్థులతో సంభాషించారు.క్రాప్ ఫిజియాలజి విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ కె.జయలలిత,ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ కె. సుశీల విద్యార్థులకు వ్యవసాయ విద్య యొక్క ప్రాముఖ్యతను,ఇందులోగల కెరీర్ అవకాశాలను వివరించారు.ఈ సందర్భంగా వివిధ పాఠశాలల్లో నిర్వహించబడిన వ్యాస రచన,క్విజ్ డ్రాయింగ్ పోటీల విజేతలకు సర్టిఫికెట్లు బహుమతులు అందజేశారు.కీటక శాస్త్ర విభాగ ప్రొఫెసర్ డాక్టర్ సి.సంధ్య రాణి,ఎకనామిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ హైమజ్యోతి,జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.తుషార,ఆర్థిక శాఖ ప్రొఫెసర్ డాక్టర్ కె.యస్. ఆర్.పాల్,విస్తరణ విభాగ టీచింగ్ అసోసియేట్ డాక్టర్ ఎం.ఉదయ భాస్కర్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు.డాక్టర్‌జి జి.విజయ్ కుమార్ వందన సమర్పణ చేశారు.ఈ ఈ కార్యక్రమంలో బోధనా సిబ్బంది,ఈ.ఎల్.పి. జర్నలిజం విద్యార్థినులు,లయోలా పబ్లిక్ స్కూల్,సరస్వతి స్మారక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సాయం



విశాలాంధ్ర - నిజాంపట్నం : భట్టిప్రోలు డ్రైనేజీ కాలువలో ఇటీవల ప్రమాదవశాత్తు పడి మృతి చెందిన మండలంలోని కొత్తపాలెం పంచాయతీ నక్షత్రనగర్ ఎంపీయూపీ పాఠశాల 6వ తరగతి విద్యార్థి వల్లభనేని చైతన్య కుటుంబానికి నిజాంపట్నం ఆల్ కమల్ క్రియేటివ్ అకాడమీ స్కూల్ తరపున ఆర్థిక సహాయం అందించారు.స్కూల్ ప్రిన్సిపాల్ షంషీర్ ఆలోచనలతో హెచ్ఎం కందుల కళ్యాణి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు కలిసి స్వచ్ఛందంగా సేకరించిన రూ.22 వేల విరాళాన్ని బుధవారం నిజాంపట్నం మండల విద్యాశాఖ అధికారి జి.శేషు గోపాలంకు అందజేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ జి.శేషు గోపాలం మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని చెప్పారు.మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి చేయూతగా నిలవాలనే మంచి ఉద్దేశంతో ముందుకొచ్చిన పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు చేసిన సేవాభావాన్ని ఎంఈఓ ప్రశంసిస్తూ ప్రత్యేకంగా అభినందించారు.

విద్యార్థులకు శక్తి యాప్‌పై అవగాహన

విశాలాంధ్ర - మార్టూరు : బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్‌రావు ఆదేశాల మేరకు బుధ వారం మహిళల భద్రత, విద్యార్థుల రక్షణ లక్ష్యంగా స్థానిక శ్రీహర్షిని విద్యాసంస్థలందు ప్రత్యేక అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. మార్టూరు టౌన్ సీఐ ఎం.శేషగిరిరావు ,ఎస్సై షేక్ సైదాలు శక్తి యాప్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో మహిళలకు తక్షణ పోలీసు సహాయం అందుబా టులో ఉంటుందని ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలు,మహిళలపై వేధింపులు జరిగిన వెంటనే యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని ఉపాధ్యా యులకు తెలియజేయాలన్నారు. హెల్ప్‌లైన్ 100 112నంబర్లను వెంటనే సంప్రదించాలన్నారు. ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ప్రభుత్వం : ఎమ్మెల్యే మాలకొండయ్య

విశాలాంధ్ర - వేటపాలెం : కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'రైతన్న మీ కోసం' అవగాహన సదస్సు కార్యక్రమాన్ని వేటపాలెం మండలం పాపాయిపాలెంలోని రైతు భరోసా కేంద్రంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులకు వ్యవసాయ అధికారులు,అగ్రికల్చర్ కాలేజీ విద్యార్థులు పంటల సంరక్షణ,భీమా,కొత్త సాంకేతిక పద్ధతులు వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పెట్టుబడి సాయం, పంటల భీమా,ఇన్‌పుట్ సబ్సిడీలు వంటి పథకాలు రైతులకు బలమైన అండగా నిలుస్తున్నాయని తెలిపారు.రైతుల సమస్యలను తక్షణం పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్,ఏ.ఎం.సీ ఛైర్మన్ కౌతరపు జనార్ధన్,చీరాల మున్సిపల్ ఛైర్మన్ మీంచాల సాంబశివరావు,పాపాయిపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు పులి వెంకటనారాయణ,అధికారులు, కూటమి నాయకులు,రైతులు,అభిమానులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

వేడుకగా దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర - సంతమాగులూరు : మండల కేంద్రంలో ఉన్న ఎంపీపీఎస్ స్కూలులో ఎంఈవో-2 దార్ల దినేష్ కుమార్ అధ్యక్షతన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ,సామాజిక,ఆర్థిక,సాంస్కృతిక ఇలా అన్ని రంగాల్లో విభిన్న ప్రతిభావంతులైన వారి ఎదుగుదలను ప్రోత్సహిస్తూ, వారిలో చైతన్యం నింపడమే ఈ దినోత్సవం లక్ష్యం అన్నారు. ప్రభుత్వం తరపున దివ్యాంగులకు అందిస్తున్న అల్వెన్సులు, ఇతరత్రా సౌకర్యాలను వివరించారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం ప్రతిభా పోటీల్లో గెలుపొందిన పిల్లలకు బహుమతులు అందజేశారు.ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని అనూరాధ,టీచర్లు ఎం.బాలి,అపర్ణ,ఐఈఆర్పీ చిన్న కోటేశ్వరరావు,ఆయాలు రాజేశ్వరి,బాలమ్మ పాల్గొన్నారు.

పంటకు గిట్టుబాటు ధర తథ్యం

విశాలాంధ్ర - రేపల్లె : రైతులు ఆరుగాలం పండించిన వరి పంటను రైతు సేవ కేంద్రాల్లో విక్రయించుకుంటే రైతులకు అందవలసిన గిట్టుబాటు ధర ప్రభుత్వం కల్పించిందని టిడిపి నేత అనగాని శివప్రసాద్ అన్నారు. బుధవారం నగరం మండలం చినమట్లపూడి గ్రామంలో రైతు సేవ కేంద్రంలో రైతులతో కలిసి రైతన్న మీకోసం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టిడిపి నేత అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం పండించిన పంటను దళారుల చేతిలో మోసపోవద్దని,మాయ మాటలతో రైతులను దళారులు మభ్యపెడతారని పంట విక్రయించుకునే విధానాలలో ఆలోచనతో,ప్రభుత్వ అధికారులు సలహాలతో పంట విక్రయించుకుంటే ఆదికలాభాలు పొందవచ్చునని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి,జనసేన రేపల్లె నియోజకవర్గ పిఓసి మత్తి భాస్కర్,నగరం మండలం టీడీపీ అధ్యక్షులు చింతల సుబ్బారావు,మాజీ ఎంపీపీ విచారపు వీరయ్య,రెవెన్యూ,వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

దివ్యాంగుల కోసం ర్యాంప్ ఏర్పాటు

విశాలాంధ్ర - వేటపాలెం : ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా వేటపాలెం పోలీస్ స్టేషన్‌లో దివ్యాంగుల సౌకర్యార్థం ర్యాంప్‌ను ఏర్పాటు చేసి బుధవారం ఎస్సై జనార్ధన్ ప్రారంభించారు.పోలీస్ స్టేషన్ వంటి ప్రజా సేవా కేంద్రాలకు వికలాంగులు సులభంగా ఉండే వాతావరణం కల్పించడం ద్వారా సమానత్వం,సేవలందరికీ అందుబాటు వంటి భావాలు మరింత బలోపేతం అవుతాయని ఆయన తెలిపారు. దివ్యాంగుల హక్కుల చట్టం-2016 ప్రకారం ప్రజా కార్యాలయాల్లో ప్రతి ఒక్కరికీ అడ్డంకులులేని ప్రవేశం కల్పించాలని నిబంధనలు ఉన్నాయని గుర్తుచేస్తూ, వారు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా పోలీస్ శాఖను సాయంతో అడగవచ్చని హామీ ఇచ్చారు.అనంతరం స్టేషన్‌ను సందర్శించిన దివ్యాంగులకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.వారి సమస్యలు,అవసరాలు ఎప్పుడైనా పోలీస్ సిబ్బందికి తెలియజేయవచ్చని, దానిపై తక్షణ చర్యలు తీసుకుంటామని ఎస్సై జనార్ధన్ భరోసా ఇచ్చారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇతరులను ప్రేమించటమే నిజమైన క్రిస్మస్

- దైవ సేవకులు పాస్టర్ వి.ఇమ్మానుయేల్

విశాలాంధ్ర - కర్లపాలెం : ఆపదలో ఉన్న ఇతరులను ఆదుకొని వారికి ఏసుక్రీస్తు చూపిన ప్రేమను పంచటమే నిజమైన క్రిస్మస్ అని దైవ సేవకులు విన్నకోట ఇమ్మాన్యుయేల్ స్పష్టం చేశారు.కర్లపాలెం మండలం నర్రావారిపాలెం పెనుయేలు ప్రార్థన మందిరంలో బుధవారం దైవ సేవకుల క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దైవ సేవకులు విన్నకోట ఇమ్మానుయేలు మాట్లాడుతూ ఈ లోకంలో యేసు క్రీస్తు మానవాళిగా జన్మించి మనుషులను సన్మార్గంలో నడిపించడానికి తన ప్రాణాన్ని సైతం అర్పించారన్నారు.ఆపదలో న్న మన తోటి వారిని ఆదుకున్నప్పుడే క్రీస్తు చూపించిన బాట నెరవేరుతుంది అన్నారు.అనంతరం ఈ సమావేశానికి పాల్గొన్న పాస్టర్ పాముల వినోద్,జీ.స్వర్ణనరాజ్,బి.రవికుమార్ దైవ సేవకులకు వాక్యపదేశం చేశారు.అనంతరం దైవ సేవకులకు నూతన వస్త్రాలు,బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెనుయేలు ప్రార్థన మందిరం వ్యవస్థాపకులు పాస్టర్ కాగిత డేవిడ్,పాస్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో దిగుబడులు

విశాలాంధ్ర - యద్దనపూడి : ప్రకృతి వ్యవసాయం ద్వారా నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చు అని మండల స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి, అన్నారు. మండలంలోని రైతు సేవా కేంద్రాలలో రైతన్నా మీకోసం వర్క్ షాప్‌ను వ్యవసాయ శాఖ సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాగు చేస్తున్న పంటలు,ప్రస్తుతం ఆచరిస్తున్న సాగు విధానాలు గురించి వివరించారు.దిగుబడిని పెంచుకోవడానికి రైతులు పాటించవలసిన పద్ధతులు,పంటల సరళి,డిమాండ్ ఆధారిత పంటలు, వ్యవసాయంలో టెక్నాలజీ ఉపయోగించడం సమర్థ నీటి నిర్వహణ,ప్రకృతి వ్యవసాయం ద్వారా ఖర్చు తగ్గించుకొని,నాణ్యమైన దిగుబడులు తీయడం మొదలైన అంశాలను రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి వ్యవసాయాధికారి కుమారి,ఇన్చార్జి ఎంపీడీవో కృష్ణ, పశు వైద్యాధికారి శారద, పిఎసిఎస్ అధ్యకులు వి. వేంకటేశ్వర్లు,నీటి సంఘం అధ్యకులు ప్రభాకరరావు,సాంబయ్య, సిబ్బంది, రైతులు, డ్వాక్రా గ్రూప్ మహిళలు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్య భద్రతకు అండగా సీఎంఆర్ఎఫ్

విశాలాంధ్ర - యద్దనపూడి : పేదలకు చికిత్స అనే మాట బరువయ్యే ఈ రోజుల్లో, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి భారీ ఆదరణగా నిలుస్తోందని మండల టిడిపి నాయకులు కనపర్తి నాగేశ్వరరావు అన్నారు.గ్రామానికి చెందిన ఐదు గురుకి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను యద్దనపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు పరుగులు పెట్టిస్తున్నారని సంక్షేమం పైనే ప్రధాన దృష్టి పెట్టిన ప్రభుత్వం,వైద్యం కోసం ఇబ్బంది పడే కుటుంబాల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని,అత్యవసర ఆరోగ్య సేవలు అందించడంలో సీఎంఆర్ఎఫ్ అమూల్యమైన పాత్ర పోషిస్తోందన్నారు. గ్రామానికి చెందిన రాయపూడి సింగయ్య,పెండ్యాల చెంచమ్మ,షేక్ సుభాని,మేడిద చాణిక్య,అద్దంకి వెంకటేష్‌కు కనపర్తి చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కనపర్తి నాగేశ్వరరావు,సూరిశెట్టి శ్రీనివాసరావు,షేక్ బాజీ,కొండల రాయుడు,సతీష్,గొట్టిపాటి వేణు,ముద్దన శ్రీనివాసరావు,కరణం శ్రీనివాసరావు,కమ్మ పద్మారావు,రావూరి శీను తదితరులు పాల్గొన్నారు.

చిన్నారికి నామకరణం చేసిన వైయస్ జగన్

విశాలాంధ్ర-దర్శి : వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం జోనల్ ప్రెసిడెంట్ దుగ్గిరెడ్డి నారాయణ రెడ్డి సౌమ్య దంపతుల కుమార్తె కు చిన్నారికి జగతి శ్రీ తపస్విగా నామకరణ చేసిన వైయస్సార్సీపి అదినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ సందర్భంగా దగ్గరికి జగన్ కుటుంబ వివరాలు అడిగి తెలుసుకున్నారు. దుగ్గిరెడ్డి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి : మాలకొండయ్య

విశాలాంధ్ర - చీరాల : చీరాల అభివృద్ధి పనులు,పార్టీ బలోపేతం,ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య నేతృత్వంలో బుధవారం పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం చీరాల క్యాంపు కార్యాలయంలో జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడుతూ చీరాల పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలన్నారు. యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్థన్, చీరాల మున్సిపల్ ఛైర్మన్ మీంచాల సాంబశివరావు, వైస్ చైర్మన్ సుబ్బయ్య తదితరులు మాట్లాడారు. పట్టణంలో ప్రజల నుంచి వస్తున్న అభ్యర్థనలు, మౌలిక వసతుల అభివృద్ధిపై చర్చించారు. మున్సిపల్ కౌన్సిలర్లు టిడిపి పట్టణ అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్,మహిళా అధ్యక్షురాలు దర్శి నాగేంద్రమణి,బీసీ సెల్ అధ్యక్షులు పల్లెపు వేణు,యువత అధ్యక్షులు వంశీ,మైనార్టీ సెల్ అధ్యక్షులు రియాజ్ పాల్గొన్నారు.

నేరస్థులపై నిరంతర నిఘా ఉంచాలి

ఎస్పీ ఉమామహేశ్వర్

విశాలాంధ్ర - బాపట్ల : రౌడీ షీటర్లు నేర ప్రవృత్తిని విడనాడి సత్ప్రవర్తనతో మెలగాలని,అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ హెచ్చరించారు.బుధవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నుండి జిల్లాలోని పోలీసు అధికారులతో ఆయన జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.జిల్లా పరిధిలోని పాత నేరస్తులు,రౌడీ షీటర్లు,చెడు నడత కలిగిన వ్యక్తులు నేరప్రవృత్తి విడనాడి సత్ప్రవర్తనతో సమాజంలో మెలగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు.జిల్లాలోని పోలీసు స్టేషన్ల పరిధిలో రౌడీ షీటర్లు ఎంతమంది ఉన్నారు,వారు ఏ నేరాలకు పాల్పడటంతో రౌడీ షీట్లు తెరవబడ్డాయి,వారిలో ఎంతమంది సత్ప్రవర్తనతో ఉన్నారు,ఎంతమంది చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే అవకాశముంది,వారి జీవన విధానం,ఎక్కడ నివాసముంటున్నారు,సత్ప్రవర్తన కోసం నిర్వహించే కౌన్సెలింగ్‌కు వారు హాజరవుతున్నారా లేదా, హాజరుకాకుంటే కారణం ఏమిటి,ఆ సమయంలో వారు ఎక్కడ ఉన్నారు వంటి విషయాలను గురించి ఎస్పీ ఆరా తీశారు.జిల్లాలో శాంతిభద్రతలను పరిరక్షిస్తూ ప్రశాంత వాతావరణం కల్పించి ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే పోలీసు శాఖ ముఖ్య కర్తవ్యమని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. తమ స్టేషన్ల పరిధిలో ఉన్న పాత నేరస్థులు,చెడు నడత కలిగిన వ్యక్తులు,రౌడీ షీటర్లపై నిరంతర నిఘా ఉంచాలని సూచించారు.ఏదైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడతారు,లేదా పాల్పడే అవకాశం ఉందని ముందస్తు సమాచారం తెలిస్తే వెంటనే వారికి తగిన కౌన్సెలింగ్ నిర్వహించి, వారు ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనకుండా ముందస్తు చర్యలలో భాగంగా బైండోవర్ చేయాలన్నారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినట్లయితే షోకాజ్ నోటీసులు జారీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.గత పది సంవత్సరాల క్రితం నుండి ఇప్పటి వరకు జరిగిన నేరాలలో నిందితులుగా ఉన్న వ్యక్తులు మళ్లీ నేర కార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉంటే వారిని గుర్తించి, అవసరమైతే వారిపై రౌడీ షీట్ తెరవాలన్నారు.స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు వేరే స్టేషన్ పరిధిలో నివసిస్తే లేదా వేరే జిల్లాలకు వలస వెళ్ళితే, ఆ సమాచారం సంబంధిత ఎస్‌హెచ్‌ఓలకు తెలియజేయాలని పోలీస్ అధికారులకు తెలిపారు. పల్లె నిద్ర,గ్రామ సందర్శన వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా చెడు నడత కలిగిన వ్యక్తుల కదలికలను సులభంగా తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.జిల్లాలో శాంతిభద్రతలను కాపాడే ప్రధాన ఉద్దేశ్యంతో చెడు నడత కలిగిన వ్యక్తులు,రౌడీ షీటర్లు,పాత నేరస్థులకు కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు. వారు సత్ప్రవర్తనతో మెలగడం సమాజానికి ఉపయోగకరమని తెలిపారు.పోలీసు శాఖ ఆదేశాలను ఉల్లంఘించి ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే కఠిన చర్యలు తప్పవని,అవసరమైతే పీడీ చట్టాన్ని ప్రయోగించడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు.నేర ప్రవృత్తిని విడనాడి గౌరవప్రదమైన జీవితం గడపాలనుకునే వారికి పోలీసు శాఖ అండగా ఉంటుందని ఎస్పీ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్పీ ఎం.డి మోయిన్,రేపల్లె డిఎస్పీ ఏ.శ్రీనివాసరావు,సీసీఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్,ఎస్.బి,డిసిఆర్బి సిఐలు,జిల్లాలోని సీఐలు,ఎస్సైలు పాల్గొన్నారు.

ఆర్థిక విప్లవం దిశగా దివ్యాంగుల గ్రూపులు

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

విశాలాంధ్ర - మార్టూరు : మహిళా సంఘాల స్ఫూర్తితో దివ్యాంగుల గ్రూపులు కూడా తమ స్వయం సంఘాలను బలోపేతం చేసుకుని ఆర్థిక విప్లవం దిశగా ముందుకు సాగుతున్న తీరు అభినంద´నీయమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ దివ్యంగుల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా చిన్నగంజాం మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన దివ్యాంగులతో ఆయన ఆప్యాయంగా ముచ్చటిస్తూ, వారి అవసరాలు, సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో అత్యంత పట్టుదలతో జీవితం గెలిచే యోధులు అని,వారి ఆర్థిక-సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం పోషించే పాత్ర ఎంతో కీలకమని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.స్వయం సహాయక సమూహాల తరహాలో దివ్యాంగులకు ప్రత్యేక మద్దతు, రుణాలు,శిక్షణలు,ఉపాధి అవకాశాలను ప్రభుత్వం మరింత విస్తృతంగా అందించడానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.దివ్యాంగుల సంక్షేమం మా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్య అంశం ఉపాధి, విద్య, ఆరోగ్యం,పింఛన్ల పెంపు, నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారు.గ్రామ స్థాయిలో దివ్యాంగులు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని బలోపేతం చేస్తున్నామని తెలిపారు. మహిళ ఆర్థిక శక్తి పెరిగేలా వారిని నమ్మి వారికి ఎన్నో అవకాశాలు కల్పిస్తూ,ఆర్థిక విప్లవానికి నాంది పలికిన వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు.దివ్యాంగులు తయారు చేసిన వస్తువులను అభినందిస్తూ, ప్రభుత్వ సహకారంతో మరిన్ని అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వారి విశిష్టతను చాటుకుంటం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు.దివ్యాంగులకు ఉపయోగపడే వస్తువులు అందించడం కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే దివ్యాంగులకు రూ. 6వేల పెన్షన్ పెంచడం జరిగిందన్నారు.పెరిగిన పెన్షన్ తో రోజువారి ఖర్చులకు ఇవి ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి లవన్న మాట్లాడుతూ దివ్యాంగులు వారి కాళ్ళ మీద వారు నిలబడేలా బడ్డీ కొట్టు పెట్టుకోవటం, పళ్ళు, కూరగాయలు వండి చిన్నచిన్న వ్యాపారాలు చెయ్యటం,ఆటో నడపడం వాటి మీద వ్యాపారాలు చేయటం,గ్రామాల్లో ఇంటర్నెట్ సెంటర్లు ఏర్పాటు చేసుకోవడం ఇలా ఎన్నో రంగాల్లో దివ్యాంగులు రాణించడం గర్వించదగ్గ విషయం అన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వికలాంగులకు పెన్షన్ పెంచడం మొదలు ఎన్నో గొప్ప కార్యాలు చేయడం జరిగిందని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ విజయ్ తెలిపారు.మండలంలో వికలాంగులను గుర్తించి వారికి మేలు చేయాలని ఇంతమందికి ఇన్ని రకాల పరికరాలు ఇవ్వడం గొప్ప విషయమని మండల వెలుగు అధికారులను అభినందించారు.వికలాంగులకు వారికి అవసరమైన పనిముట్లు ప్రభుత్వం ద్వారా,దాతలు ద్వారా ఇవ్వటం గౌరవించదగ్గర విషయం అని ఎఎంసి చైర్మన్ గుంజి వెంకట్రావు తెలిపారు.30 దశాబ్దల నుంచి తీవ్ర సమస్యగా ఉన్న రాజుబంగారుపాలెం - పెదగంజం గ్రామాల మధ్య వారధి నిర్మాణం,ఎమ్మెల్యేగా సాంబశివరావు ఎన్నికైన వెంటనే వంతెన నిర్మాణం చేశారని పేర్కొన్నారు.

కష్టాలు వస్తే నేనున్నానని అని ముందుకు వచ్చే ఏకైక వ్యక్తి ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయుడు హనుమంతరావు, ఆజాద్, సుబ్బారెడ్డి,భాస్కర్ రెడ్డి,కొండలు, లక్ష్మి,సంధ్య, రామాంజనేయులు, సత్యం,సందు శీను పాల్గొన్నారు.

దివ్యాంగులను చిన్నచూపుతో చూడొద్దు

మండల విద్యాశాఖ అధికారి సుజాత

విశాలాంధ్ర - తర్లుపాడు : దివ్యాంగులైన విద్యార్థులను చిన్నచూపుతో చూడొద్దని,చూడాలని, వారిని వేరు చేసి చూడొద్దని,అందరితోపాటు సమానంగా,భోజన సమయంలో కూడా అందరితోపాటు దివ్యాంగులను కూడా కలిపి భోజనం పెట్టాలని, తర్లుపాడు విద్యాశాఖ అధికారి దేవరకొండ సుజాత చెప్పారు.అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని భవిత పాఠశాల ఉపాధ్యాయురాలు వనిత జ్యోతి ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని స్థానిక భవిత స్కూల్లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు దేవరకొండ సుజాత, అచ్యుత సుబ్బారావు ఇద్దరు మాట్లాడుతూ దివ్యాంగులు అంటే విచిత్రంగా చూడాల్సిన అవసరం లేదని, పుట్టుకతో కొన్ని లోపాల వల్ల జన్మించడం వలన వారిని దివ్యాంగులు అంటారని, అంత మాత్రాన వారిని వేరు చేసి చూడటం సరికాదన్నారు. అనంతరం ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల అందజేశారు. దివ్యాంగుల కోసం మధ్యాహ్న భోజనాన్ని,ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థుల కోసం బహుమతులను విద్యాశాఖ అధికారి డి సుజాత అందజేశారు.ఎంపీపీఎస్ హిందూ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాహేళమ్మ,హిందూ పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణకుమారి, మస్తానయ్య,విజయ, వెంకటేశ్వర్లు, కలుజువ్వలపాడు పాఠశాల స్కూల్ అసిస్టెంట్ (స్పెషల్ ఎడ్యుకేషన్) ఎస్ విజయ్ కుమార్,ఎస్ఎంసి చైర్మన్ పఠాన్ ఫిరోజ్ ఖాన్,వైస్ చైర్మన్ తిరుపతయ్య,భవిత స్కూల్ ఉపాధ్యా యురాలు ఎన్ వనితా జ్యోతి, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మోటార్ సైకిల్ దొంగలు అరెస్ట్

విశాలాంధ్ర-పుల్లలచెరువు : దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను చాకచక్యంగా పుల్లల చెరువు పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. ఈ క్రైమ్ సిరీస్లో 11 విలువైన మోటార్ బైకులు దాదాపుగా పది క్షల రూపాయల ఆస్తిని రికవరీ చేసినట్లుగా మార్కాపురం డి.ఎస్.పి యు. నాగరాజు తెలిపారు. బుధవారం పుల్లలచెరువు పోలీస్ స్టేషన్లో ఆయన విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఈ కేసు పూర్వపరాలను విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యర్రగొండ పాలెం, మాచర్ల, పుల్లలచెరువు మండలాల పరిధిలో నిలిపి ఉంచిన బైకులను చోరీ చేసిన ముఠా గుట్టు విప్పారు. వినుకొండ మండలం గణేష్ పాలేనికి చెందిన చొప్పవరపు వేణు, సన్నీ అనువారు ఆకతాయిలుగా జులాయిలుగా తిరుగుతూ ఎక్కడైనా హ్యాండిల్ వేసుకున్న బైకులే టార్గెట్ చేసుకుని చోరీలకు పాల్పడుతున్న విషయాన్ని వివరించారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు యర్రగొండపాలెం సర్కిల్ సీఐ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో పుల్లలచెరువు పోలీసులు ఈ ఆపరేషన్ విజయవంతంగా చేసినట్లుగా తెలిపారు. యర్రగొండ పాలెం సీఐతో పాటు ఎస్సై సంపత్ కుమార్, ఎస్ రమేష్, అరుణ కుమార్, డి వీరాంజనేయులు, వేణు, కాశి బాబు, సత్యనారాయణలను డీఎస్పీ అభినందించారు.

లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పొదిలిదే: ఎమ్మెల్యే కందుల

విశాలాంధ్ర - పొదిలి : పొదిలికొండ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం పొదిలిదేనని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పొదిలికొండ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పొదిలిదేనని , స్వామికి పేరులోనే పొదిలి వుందని , మర్రిపూడిలో ఎలా విలీనం చేస్తారని అన్నారు. కొంతమంది పృధులగిరి పరిరక్షణ సమితి అనే పేరుతో పొదిలి కొండ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం మర్రిపూడిలో విలీనం చేశారని భజన చేస్తున్నారంటూ, అది సరైన పద్ధతి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎయంసి చైర్మన్ ఇమాంసా ,టిడిపి నాయకులు గునుపూడి భాస్కర్ , ఘద్దూస్ , కాటూరి శ్రీను , తదితరులు ఉన్నారు.

సెల్ టవర్ నిర్మాణం ఆపాలి

విశాలాంధ్ర - చీరాల : చీరాల మున్సిపాలిటీ 17వ వార్డు పాపరాజుతోట ప్రాంతంలో కొత్తగా నిర్మాణం ప్రారంభించిన సెల్‌టవర్‌పై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే ఈ ప్రాంతంలో రెండు సెల్‌టవర్లు ఉండటంతో ప్రజలు ఆరోగ్య సమస్యలు,విఘ్నాలు ఎదుర్కొంటున్నారని నివాసితులు అంటున్నారు.తాజాగా ప్రారంభమైన ఈ మూడో సెల్‌టవర్ వల్ల ఇబ్బందులు మరింత అధికమవుతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యను జిల్లా పరిపాలన దృష్టికి తీసుకెళ్లేందుకు 17వ వార్డు కౌన్సిలర్,జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షుడు చీమకుర్తి బాలకృష్ణ బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్‌ని కలిసి వినతి పత్రం అందించారు.నిర్మాణాన్ని వెంటనే నిలిపివేసి,ప్రజల ఆరోగ్య భద్రతను కాపాడే చర్యలు తీసుకోవాలని కోరారు. వార్డు నివాసులు,మహిళలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

శక్తి యాప్‌పై అవగాహన

విశాలాంధ్ర - చీరాల టౌన్ : బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్‌రావు ఆదేశాల మేరకు చీరాల డీఎస్పీ మోయిన్ సూచనలతో బుధవారం మహిళల భద్రత,విద్యార్థుల రక్షణ లక్ష్యంగా చీరాల పట్టణంలోని వాసవి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చీరాల 1 టౌన్ సీఐ ఎస్.సుబ్బారావు సబ్ డివిజన్ శక్తి బృందం ఎస్సై ఏ.హరిబాబు తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ రామారావు, కానిస్టేబుల్ కే.సుబ్బారావు,పిసి సునీత,ధనలక్ష్మి, స్కూల్ హెడ్‌మాస్టర్ నక్కల మురళీతోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు ఆటల పోటీలు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : అంగవైకల్యం అవయవాలకే కానీ మనసుకు కాదని,వీరు అన్ని రకాల ఆటలలో ఎవరికి తక్కువ కాదని మండల విద్యాశాఖ అధికారి టి.నవీన్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా స్థానిక హెచ్.ఈ పాఠశాలలో లోని భవితా సెంటర్లో ఆటల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేక రిజర్వేషన్ సౌకర్యం కల్పించిందన్నారు.తద్వారా సమాజంలో ఎవరి ద్వారా నిరాదరణకు గురికాకుండా జీవించడానికి అవకాశం ఉంటుందన్నారు.అనంతరం ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఉపాధ్యాయులు జి. సాంబశివరావు, రాంబాబు,అరుణ,బి.సాంబయ్య నాయక్,ప్రత్యేక ఉపాధ్యాయులు,స్పెషల్ విద్యాశాఖ అధికారులు బోర్రు శ్రీనివాసరావు,షేక్ బషీర్, భవిత సెంటర్ ఉపాధ్యాయులు మహాలక్ష్మి,రవీంద్ర పాల్గొన్నారు.

8న సీపీఐ బాపట్ల జిల్లా జనరల్ బాడీ సమావేశం

సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ

విశాలాంధ్ర - చీరాల టౌన్ : ఈ నెల 8న చీరాలలో సీపీఐ జిల్లా జనరల్ బాడీ సమావేశం జరగనుందని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు.బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.చీరాల సీనియర్ సిటిజన్ ఆఫీస్‌లో ఉదయం 10.30కు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,జిల్లా నిర్మాణ బాధ్యులు దేగా ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరవనున్నారని వెల్లడించారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజాసంఘాల ప్రతినిధులు సమయానికి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.అనంతరం జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశం జరుగనుందని చెప్పారు.

దివ్యాంగుల విద్యాభివృద్ధికి కృషి చేయాలి

విశాలాంధ్ర - పర్చూరు : దివ్యాంగుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని మండల విద్యాధికారులు శివ కోటేశ్వరరావు,వెంకటరామయ్య తెలిపారు. స్థానిక భవితా కేంద్రంలో బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులు ప్రభుత్వం అందించే ప్రోత్సాహక పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు పూరిమెట్ల జాన్ బాబు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు న్యాయస్థానం ఉచిత న్యాయం అందిస్తుందని,అవసరమైనప్పుడు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.న్యాయవాదులు దివ్యాంగులకు బిస్కెట్లు, స్వీట్లు ,చాక్లెట్లు ,పండ్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో న్యాయవాదులు కాసా అశోక్,కిషోర్ రెడ్డి, భవితా కేంద్ర ఉపాధ్యాయులు గీతాంజలి,చంద్రిక, ఫిజియో థెరపిస్ట్ డాక్టర్ విజయ గీతిక,హెచ్ఎం మోదుగుల నాగిరెడ్డి,దివ్యాంగులు,తల్లిదండ్రులు ఉన్నారు.

భవిత కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర - నిజాంపట్నం : అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నిజాంపట్నం భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలు,వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు ఆర్.శోభాచంద్, జి.శేషు గోపాలం, నిజాంపట్నం జడ్పీ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.శివన్నారాయణ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులను ప్రేమతో ఆదరించి,వారి నైపుణ్యాలను వెలికితీసి సమాజంలో నిలదొక్కుకునేలా చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు. అనంతరం విద్యార్థులకు ప్యాడ్లు,నోటు బుక్స్,పెన్నులను అందజేశారు. భవిత కేంద్రం సహిత విద్యా ఉపాధ్యాయుడు వేల్పుల విజయకుమార్,ఫిజియోథెరపిస్ట్ పి.సుబజ్జి ప్రశాంత్, ప్రధానోపాధ్యాయులు యన్.వెంకటేశ్వరరావు,ఉపాధ్యాయురాలు ఎస్తేరు రాణి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చందలూరులో రైతన్న మీకోసం

విశాలాంధ్ర - జె.పంగులూరు : మండలంలోని చందలూరు గ్రామంలో గల రామాలయం ఆవరణలో రైతన్న మీకోసం కార్యక్రమం జరగగా ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ పాల్గొన్నారు.ముందుగా తెలుగు తల్లి పాటతో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం కలెక్టర్ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం గురించి మాట్లాడుతూ నీటి భద్రత,డిమాండ్ ఆధారిత పంటల సాగు,ఆధునిక వ్యవసాయ పరికరాల వాడకం,ఆహార ప్రాసెసింగ్,వ్యవసాయానికి ప్రభుత్వం నుంచి ఇస్తున్న మద్దతు గురించి రైతులకి వివరించి పంగులూరు మండల వ్యవసాయ శాఖవారు ఏర్పాటుచేసిన వర్క్ షాప్‌లో సహజ వ్యవసాయంవారు వేసిన చక్రంను తిలకించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు సహా వ్యవసాయ సంచారకులు సుదర్శన్ రాజు,జె.పంగులూరు తాసిల్దార్ పోపూరి సింగారావు,ఎంపీడీవో కత్తి స్వరూపారాణి,మండల వ్యవసాయ అధికారి దేవరపల్లి సుబ్బారెడ్డి,మండల స్పెషల్ ఆఫీసర్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీఎం ప్రసంగాన్ని వీక్షించిన వెంకటరెడ్డి, శ్రీనివాస్ వర్మ

విశాలాంధ్ర-సిఎస్ పురం : మండలంలోని చింతపూడి రైతు సేవా కేంద్రంలో బుధవారం నిర్వహించిన 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని రైతులు,అధికారులు మరియు కదిరి బాబురావు వ్యవసాయ ఉద్యాన కళాశాల విద్యార్థులతో కలిసి మండల సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త టిడిపి నాయకులు శ్రీనివాస వర్మ లైవ్ లో వీక్షించారు. కార్యక్రమంలో కదిరి బాబురావు వ్యవసాయ మరియు ఉద్యాన కళాశాల విద్యార్థులు రైతులతో అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి పి మధుబాబు, గ్రామ ఉద్యాన సహాయకులు పి రమ్య మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు

విశాలాంధ్ర-సిఎస్ పురం : విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం వివిధ ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి రాజాల కొండారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సి ఎస్ పురం ఎస్టి ప్రాథమిక పాఠశాలలో బుధవారం ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు పోటీలు కార్యక్రమాలు నిర్వహించారు. భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగులకు విద్యాబోధనతో పాటు అనేక రకాలు ప్రోత్సాహకాలు, రాయితీలు అందిస్తున్నామన్నారు. భవిత కేంద్రానికి రాలేని వారికి శనివారం రోజు ఇంటి వద్దే విద్య ఫిజియోథెరపీ వంటి సేవలు అందుతున్నాయన్నారు. అనంతరం విభిన్న ప్రతిభావంతులకు భోజనం ప్లేట్లు, టిఫిన్ బాక్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, మన్నేపల్లి శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు ఆంటోనీ, ఇండ్ల శ్రీను,కేతనబోయిన పెద్దన్న, భవిత సెంటర్ టీచర్ వేల్పుల వెంకట్రావు ప్రతిభావంతుల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకించాలి

విశాలాంధ్ర - పొదిలి : కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని గిద్దలూరు మాజీ యంయల్ఏ అన్నారాంబాబు అన్నారు. బుధవారం మండలంలోని కంభాలపాడు గ్రామంలో వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో జరిగిన కోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొని అన్నా మాట్లాడుతూ మెడికల్ కాలేజీ లు ప్రవేటీకరణ చేయడం వలన విద్యార్థులు ఎంతో మంది పేద విద్యార్థులు నష్టపోతారని , విద్యను బజారు పాలన అవుతుందన్నారు. విద్యార్థులు వ్యతిరేఖించాలని అన్నారు. ఈకార్యక్రమంలో వైకాపా నగర పంచాయతీ అధ్యక్షులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి,వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కెవి రమణారెడ్డి, మాజీ ఎంపీపీ కోవెలకుంట్ల నరసింహారావు, మాజీ ఏఎంసీ చైర్మన్ వై వెంకటేశ్వరరావు, జి శ్రీనివాసులు, దోర్నాల వరలక్ష్మమ్మ, షేక్ నూర్జహాన్ బేగం, క్లాస్ 1 కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి,మాజీ సర్పంచ్ పులి గొర్ల శ్రీనివాస్ యాదవ్ , వర్షం ఫిరోజ్ ,వైసిపి నాయకులు నాగిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పల్లపురెడ్డి నారాయణరెడ్డి (లారీ), బసిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, పల్లపురెడ్డి నారాయణరెడ్డి, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.